E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 98 (కాంప్లిమెంటరీ కాపీ) 16-2 - 2024 పేజీలు : 14

Digital Edition

# సందేశ్‌ఖలీ అల్లర్లకు ఆర్ఎస్ఎస్ కారణం



## సందేశ్‌ఖలీపై టీఎంసీ చీఫ్, సీఎం మమతా బెనర్జీ

సందేశ్‌ఖలీపై టీఎంసీ చీఫ్, సీఎం మమతా బెనర్జీ స్పందించారు. ఆ ప్రాంతంలో అశాంతికి ఆర్ఎస్ఎస్ కారణమని దుయ్యబట్టారు. బీజేపీ లక్ష్యం కేవలం టీఎంసీ లీడర్లే అని అన్నారు. ఈ కేసులో నిందితులుగా తేలితే తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. నేను ఎవరికీ అన్యాయం జరగనివ్వనని ఆమె అన్నారు.

# ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ

## జమ్మూ కాశ్మీర్ లోనూ చేజారిన మిత్రపక్షం!!

# ఇది ప్రజాప్రభుత్వం..



ప్రజలకు సేవచేయడమే మా లక్ష్యం

తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయి

అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు

రాయ్‌బరేలీతో మా కుటుంబ బంధాన్ని మాటల్లో చెప్పలేను

మీరంతా నన్ను మీ మనిషిగా అక్కున చేర్చుకున్నారు

రాయబరేలీ వాసులకు సోనియా గాంధీ లేఖ

# వేరుశనగ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

## కనీస మద్దతు ధర కల్పించాలి: ఎమ్మెల్సీ కవిత

వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఆ పంటకు కనీస మద్దతు ధర కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. గురువారం కౌన్సిల్‌లో ఈ అంశాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీఎం సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న జడ్చర్ల, అచ్చంపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్లలో వేరశనగ రైతులు తీవ్ర ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఆ పంటకు క్వింటాలుకు రూ.6377 కనీస మద్దతు ధర ఉండగా..వ్యాపారస్తులు సిండికేట్ అయ్యి రూ.5 వేలలోపు కొనుగోలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు.

# విద్యావ్యవస్థకు కొత్త రూపురేఖలు

# తీసుకొస్తాం



త్వరలోనే గ్రూప్-1 పరీక్ష

యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ

పదేళ్లు నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత

త్వరలోనే గ్రూప్-1 పరీక్షను నిర్వహించబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

# మేడారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

అన్ని విధాల ఏర్పాట్లు చేసిన అధికారులు

ప్లాస్టిక్ రహితంగా జాతర నిర్వహించాలి

మంత్రి దనసరి అనసూయ సీతక్క వెల్లడి

వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క

పాల్గొన్న మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ

మేడారం ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణస్వీకారం



# మెడమీద తలకాయ ఉన్నోడు బీఆర్ఎస్ తో పోత్తు పెట్టుకోరు



బీఆర్ఎస్ మునిగిపోయే నావ

దేశవ్యాప్తంగా బీజేపీకి 400 సీట్లు రాబోతున్నయ్

తెలంగాణలో ఒక్క సీటు కూడా రాని బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ మాకేంది?

బీఆర్ఎస్ సీనియర్లు బీజేపీలో చేరబోతున్నారనే సమాచారంతో కేసీఆర్ పొత్తు డ్రామాలాడుతున్నరు

కాంగ్రెస్, బీఆర్ఎస్ బహిరంగ మిత్రులు

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అధునాతన సౌకర్యాలతో నూతన భవనంలో భరోసా కేంద్రం ఏర్పాటు

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు మంత్రి సి. దామోదర రాజనర్సింహ



# మహిళల మరియు బాలల సహాయ నూతన భరోసా సెంటర్ ప్రారంభం



## ఆదర్శ మూర్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా జయంతి వేడుకలు
పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్



**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఉమ్మడి మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో బంజారీల ఆరాధ్య దైవం, ఆదర్శ మూర్తి శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా బాలచందర్ మాట్లాడుతూ సేవాలాల్ 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో జన్మించాడు.సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవము.అతను హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారని కొనియాడారు.ఈ సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారాలకు బోధించారని అన్నారు.సంత్ సేవాలాల్ మహరాజ్ అహింస పాపమని,మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శ పురుసుడయ్యారని తెలిపారు. ఆనాడు బంజార జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు.బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మర్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారని పేర్కొన్నారు.సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుంది.ఆ మహనీయుడి జయంతి సందర్భంగా గిరిజన జాతి బిడ్డలు ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జన్వాడ క్రైస్తవులపై దాడి ఘటనను ఖండిస్తున్నాం..

జిల్లాఅధ్యక్షులు కనకుంట్ల పాండు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 15 ప్రజా గొంతుక ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా చేవళ్ల నియోజకవర్గంలోని జన్వడ గ్రామంలో మైనారిటీ,దళిత వర్గాలపై స్త్రీలు,పురుషులపై విచక్షణ రహితంగా దాడి చేసిన రాష్ట్రీయ స్వయం స్వేవక్ సంఘ్ కార్యకర్తలు,కాంగ్రెస్ గూండలు చేసిన దాడిని,బహుజన్ సమాజ్ పార్టీ యాదాద్రిభువనగిరి జిల్లాఅధ్యక్షులు కనకుంట్ల పాండు విలేకరుల సమావేశంలో ఖండిచారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడి ఘటనపై వివరాలు తెలుసుకునేందుకు వెళ్లిన తెలంగాణ రాష్ట్రఅధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ని అక్రమంగా అరెస్టులు చేశారన్నారు,గత ప్రభుత్వంలో ఇలాగే ప్రశ్నించే గొంతులను నోక్కిన విధంగా అదే ఆనవాయితిని,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని, ప్రజాస్వామయానికి గొడ్డలిపెట్టు వంటిదని,ఇలాగే కొనసాగితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్తారని, రాష్ట్రంలో హెూంమంత్రి,విద్యాశాఖకు మంత్రిని కూడా నియమిచలేని అసమర్ధ ప్రభుత్వం అని, అరెస్టులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాసాని మహేందర్,జిల్లారైతువిభాగం అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య,కార్మిక విభాగం అధ్యక్షులు బోల్లేపల్లి అనిల్ కుమార్,ఆలేరు నియోజకవర్గం ఇంచార్జి గందమల్ల లింగస్వామి,భువనగిరి నియోజకవర్గం అధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్,ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు గడ్డం శ్రీకాంత్, భువనగిరి నియోజకవర్గం మహిళా నాయకురాలు బాకారం లావణ్య,భువనగిరి మండల అధ్యక్షులు కేతావత్ రవి నాయక్,సోషల్ మీడియా కన్వీనర్ చుక్క సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలల సహాయ భరోసా సెంటర్ ప్రారంభం

మహిళలకు మరియు బాలల సహాయం కోసం భరోసా సెంటర్
బాధిత మహిళలకు ఆత్మస్థైర్యాన్ని పెంచి మెరుగైన జీవనానికి భరోసా
వేధింపులకు గురైన మహిళలకు,బాలలకు మెడికల్,న్యాయ సలహా,కౌన్సిలింగ్,సైకాలజికల్ సపోర్ట్,వంటి అన్ని సౌకర్యాలు ఒకే గొడుగు క్రింద అందించేందుకే భరోసా సెంటర్స్,
భరోసా కేంద్రాలతో బాధితులకు తక్షణ సహాయం

**మెదక్ ప్రజా గొంతుక న్యూస్ :**



మహిళలు,బాలల భద్రత మన అందరి బాధ్యత,మెదక్ జిల్లా మెదక్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఈ రోజు గౌరవనీయ శ్రీ.దామోదర రాజనర్సింహా తెలంగాణా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మరియు కుటుంబ సంక్షేమం ,సైన్స్ మరియు టెక్నాలజీ శాఖా మంత్రి శ్రీ.మైనంపల్లి రోహిత్ మెదక్ ఎంఎల్ఏ గారు, శ్రీమతి రేమా రాజేశ్వరి ఐ.పి.ఎస్ డి.ఐ.జి ఉమెన్ సేఫ్టీ వింగ్, జిల్లా ఎస్.పి డా.బి.బాలస్వామి ఐ.పి.ఎస్ గార్ల చేతుల మీదుగా గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ (గ్లాండ్ ఫోజస్ ఫౌండేషన్) వారి సౌజన్యంతో నూతనగా నిర్మించిన భరోసా కేంద్రం, మహిళ మరియు బాలల సహాయ భరోసా సెంటర్ ను ప్రారంబించడం జరిగింది. ఈ భరోసా కేంద్రం మెదక్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో 22.08.2022 లో 20 గుంటల విస్తీర్ణంలో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ (గ్లాండ్ ఫోజస్ ఫౌండేషన్) వారి సౌజన్యంతో 3 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం ప్రారంభం అయి ఈ రోజు ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవనీయ శ్రీ.దామోదర రాజనర్సింహా తెలంగాణా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మరియు కుటుంభ సంక్షేమం ,సైన్స్ మరియు టెక్నాలజీ శాఖా మంత్రి గారు మాట్లాడుతూ....రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్ సేఫ్టీవింగ్ పర్యవేక్షణలో మెదక్ జిల్లా యందు షీ టీమ్స్ విజయవంతంగా పనిచేస్తున్నాయి. ప్రైవేట్ లేదా పబ్లిక్ ప్రదేశాలలో ఎలాంటి వేధింపులకు గురైన మహిళలకు,బాలలకు మెడికల్,న్యాయ సలహా,కౌన్సిలింగ్,సైకాలజికల్ సపోర్ట్ వంటి అన్ని సౌకర్యాలు ఒకే గొడుగు క్రింద అందించేందుకే భరోసా సెంటర్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలకు,మహిళలకు,పూర్తిగా సహాయం అందించేందుకు బరోసా కేంద్రాలు పని చేస్తాయని అన్నారు. పోక్సో కేసులలో కేసు నమోదు అయిన తరువాత విచారణ అనంతరం కోర్ట్ లో చార్జిషీట్ ఫైల్ వేయడం జరుగుతుంది అని ఆ మధ్యలో బాధితులకు అన్ని రకాల కావాల్సిన సపోర్ట్ ఈ భరోసా కేంద్రం ద్వారా అందించడం జరుగుతుంది కేసులు నమోదు చేయడం మాత్రమే కాకుండా కోర్టు తీర్పు వచ్చే వరకు పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తిస్తే పోక్సో చట్టం కింద నేరమనే విషయం అందరికి తెలియాలని అన్నారు. భరోసా కేంద్రాలు బాధిత మహిళలకు సత్వర న్యాయం, వైద్యం,పరిహారం అందించేందుకు కృషి చేస్తాయని వివరించారు. భరోసా కేంద్రాలు మోసపోయిన బాధితులు మళ్లీ వంచనకు గురికాకుండా చూడటం, వారికి తిరిగి స్వేచ్ఛ జీవితాన్ని కల్పించడంలో భరోసా కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని ప్రస్తుతం ఫోక్సో మరియు క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ కు సంబంధించిన కేసులలో సత్వర న్యాయం చేయుట కొరకు భరోసా సెంటర్ కి బదిలీ చేయడం వలన మెడికల్ ఎగ్జామినేషన్, బాధితురాలి వాంగ్మూలం నమోదు, బాధితురాలికి మానసిక దృఢత్వానికి కౌన్సిలింగ్ ఇప్పించడం,తమ స్టేట్మెంట్ ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నమోదు చేయడం, బాధితురాలికి షెల్టర్ ఇవ్వటం వంటివి కల్పిస్తున్నామని అన్నారు. తద్వారా బాధితురాలు పోలీస్ స్టేషనులకు పదే పదే తిరగాల్సిన అవసరం ఉండదని వారు కూడా తమకు భరోసా కల్పించే అధికారులతో మనసు విప్పి జరిగిన అన్యాయాన్ని వివరించవచ్చని తమకు ఎదురైన సమస్యను ఫిర్యాదు చేయదానికి భయపదవలసిన అవసరం లేదని అటువంటి వారికి అండగా నిలిచేదే భరోసా కేంద్రం అన్నారు. భరోసా కేంద్రంలో పోక్సో లైంగిక నేరాల, రేప్ కేసులతో సంబంధిత బాధితులకు భరోసా కల్పిస్తుంది. భరోసా తక్షణ వైద్య సహాయం అందిస్తుంది. నమోదు దశ నుండి, కోర్టులో తుది పరిష్కారానికి సంబంధించిన ప్రతి కేసుల్లో భరోసా చట్టప్రకారం సహాయాన్ని అందిస్తుంది. బాధితులను భరోసా సి.డబ్ల్యు.సి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరపరచడం జరుగుతుంది .బాధిత అమ్మాయి/ మహిళల వివరాలను గోప్యంగా ఉంచుతుంది. భరోసా సెంటర్ నందు బాధితుల యొక్క 161 స్టేట్మెంట్ రికార్డ్ చేయబడును. సంబంధించిన బాధితులకు ఏమైనా మానసిక సమస్యలు ఉన్నట్లయితే, బాధితులను మానసిక రోగి చికిత్స /మనస్తత్వవేత్త (నిపుణుల) వద్దకు పంపడం జరుగుతుంది బాధితురాలికి తాత్కాలికంగా మరి యు అత్యవసర ఆశ్రయం అవసరమైతే సఖి కేంద్రానికి పంఎ ి వ్వడం జరుగుతుంది. భరోసా సెంటర్లో యుక్త వయసులో ఉన్న బాలికలు, అబ్బాయిలతో పాటు తల్లిదండ్రులకు అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తుంది .బాధితులకు కౌన్సిలింగ్ మరియు బాధితుల యోగక్షేమాలు తెలుసుకోవడానికి భరోసా సెంటర్ వారి యొక్క గ్రామాలకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, ఆత్యాచారానికి గురైన వారు.. చిన్నారులకు భరోసా కేంద్రం ద్వారా సరైయిన సమయంలో రక్షణ, వైద్య, న్యాయ సహాయం అందిస్తూ, నిందితులకు కోర్టులో శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని, ముఖ్యంగా బాధిత మహిళలకు ఆత్మసైర్యాన్ని పెంచి మెరుగైన జీవనానికి భరోసా కల్పించేలా అన్నీ చర్యలు తీసుకుంటున్నామని లైగింక దాడులకు గురైన బాధితులకు పోలీసుల నుండి పూర్తి సహయ సహకారాన్ని అందజేయడం జరుగుతుందని ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకరావాలని అన్నారు. ఈ భరోసా సెంటర్లో సెంటర్ కో-ఆర్డినేటర్, మరియు సైకాలజిస్ట్, సపోర్ట్ పర్సన్ ,లీగల్ సపోర్ట్ ఆఫీసర్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఏ.ఎన్.ఎం) ,డాటా ఎంట్రీ ఆపరేటర్, మరియు అకౌంటెంట్, రిసెప్షనిస్టులతో భరోసా సెంటర్లో సేవలు అందించడం జరుగుతుంది. అలాగే మహిళల రక్షణ గురించి మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో "భరోసా" కేంద్రం మహిళలకు అండగా భరోసా కేంద్రం పనిచేయునుందని లీగల్ సపోర్ట్ ఆఫీసర్, భరోసా సెంటర్ సిబ్బంది మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సహాయంతో బాధితులకు త్వరగా శిక్షలు మరియు న్యాయం కోసం చాలా కేసుల విచారణలు కోర్టులో జరుగుతున్నాయి.



### భరోసా సెంటర్లో మహిళలకు అందించే సేవలు

- భరోసా సెంటర్ 24 గంటలు సేవలను అందిస్తుంది.
- భరోసా కేంద్రంలో పోక్సో లైంగిక నేరాల, రేప్ కేసులతో సంబంధిత బాధితులకు భరోసా కల్పిస్తుంది.
- భరోసా తక్షణ వైద్య సహాయం అందిస్తుంది.
- నమోదు దశ నుండి, కోర్టులో తుది పరిష్కారానికి సంబంధించిన ప్రతి కేసుల్లో భరోసా చట్ట ప్రకారం సహాయాన్ని అందిస్తుంది.
- బాధితులను భరోసా సి.డబ్ల్యు.సి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరపరచడం జరుగుతుంది.
- బాధిత అమ్మాయి/ మహిళల వివరాలను గోప్యంగా ఉంచుతుంది.
- భరోసా సెంటర్ నందు బాధితుల యొక్క161 స్టేట్మెంట్ రికార్డ్ చేయబడును.
- సంబంధించిన బాధితులకు ఏమైనా మానసిక సమస్యలు ఉన్నట్లయితే, బాధితులను మానసిక రోగి చికిత్స /మనస్తత్వవేత్త (నిపుణుల) వద్దకు పంపడం జరుగుతుంది .
- బాధితురాలికి తాత్కాలికంగా మరియు అత్యవసర ఆశ్రయం అవసరమైతే సఖి కేంద్రానికి పంపివ్వడం జరుగుతుంది.
- భరోసా సెంటర్లో యుక్త వయసులో ఉన్న బాలికలు, అబ్బాయిలతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది .
- బాధితులకు కౌన్సిలింగ్ మరియు బాధితుల యోగక్షేమాలు తెలుసుకోవడానికి భరోసా సెంటర్ వారి యొక్క గ్రామాలకు వెళ్లడం జరుగుతుంది.

### ఇప్పటివరకు భరోసా సెంటర్ ద్వారా అందించిన సేవలు

- మెదక్ జిల్లాలో 07.08.2022 లో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.
- అప్పటి నుండి ఇప్పటి వరకు 116 కేసులు నమోదు చేయబడ్డాయి.
- అందులో పోక్సో కేసులు 81,రేప్ కేసులు 11,కిడ్నాప్/మిస్సింగ్ 23, ఇతరములు 01
- ఇప్పటివరకు 100 మంది ఇళ్లను సందర్శించి వారికి భరోసా కల్పించడం జరిగింది.
- భరోసా సెంటర్ యొక్క ఉపయోగం పై గ్రామాల్లో,కాలేజీల్లో,స్కూల్ లలో అనేక అవగాహన కార్యాక్రమాలు నిర్వహిస్తున్నాం.
- బాదితులకు ఇప్పటివరకు 27 లక్షల ,74 వేల ,500 రూపాయలు /- అందించడం జరిగింది.

## జ్వాలాముఖి మందిరంలో శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించిన గిరిజనులు

**తడ్కల్ ఫిబ్రవరీ 15, ప్రజా గొంతుక న్యూస్ :**



నారాయణఖేడ్ నియోజకవర్గం తడ్కల్ మండల పరిధిలోని ఎడ్ల రెగడి తాండలో ఈ రోజు శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతిని పురస్కరించుకొని బంజారాలు భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది శ్రీ జగదాంబ మాత మందిరం లో భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది తాండ మాజీ సర్పంచ్ బలిరామ్ మా ట్లాడుతూ శ్రీ సేవాలాల్ మహారాజ్ జగదంబ మాతకు భక్తుడు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఓ బ్రహ్మచారి. ఆయన విశిష్ట బోధనలతో యశస్సును పొందారు. సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల హక్కులు, నిజామ్, మైసూరు పాలకుల దాష్టీకాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారు. ముఖ్యంగా 18వ శతాబ్దంలో సాగిన పోరాటంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ముఖ్యపాత్ర పోషించారు. అంతేకాకుండా బ్రిటిషులు, ముస్లిం పాలకుల ప్రభావాలకు గురికాకుండా, బంజారాలు ఇతర ఆచారాలను, సంప్రదాయాల్లోకి మారకుండా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఎంతగానో కృషిచేశారు.అని అన్నారు బంజారాల ఆచారాలు, కట్టుబాట్లు, విభిన్నమైన దుస్తులతో తమ ప్రత్యేకతన నిలుపుకుంటున్నారంటే అది సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన కృషేయే అందుకే, బంజారాలు ఆయన్ను దైవంతో సమానము భావించి ప్రతి ఏటా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఎంతో ఆనందంగా అంగరంగా వైభవంగా పెద్ద పండుగల బంజారాలు జరుపుకోవడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నా వారు జ్వాలా ముఖి మందిరం పూజారి మంగళ్ చంద్ మహారాజ్ తాండ నాయకులు మరియు కారోబారి గ్రామ బంజారా యువకులు పెద్ద మనుసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజనులను నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా..

– మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు

**పాపన్నపేట, ప్రజా గొంతుక న్యూస్ :**



గిరిజనుల అరద్యా దైవం అయిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను నార్సింగి గ్రామ శివారులో ఇంత పెద్ద ఎత్తున జరపడం గొప్ప విషయం అని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. గురువారం పాపన్నపేట మండల పరిధిలో నార్సింగి శివార్లో సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు గిరిజనులకు ఏలాంటి ఆపద వచ్చిన ఎల్లవేళలా ఆదుకుంటానని అన్నారు. గిరిజనులు గతంలో తమను ఎన్నికలలో ఆదరించి గెలిపించారని, ఈ సారి తమ కుమారుడికి మద్దతు ఇచ్చి గెలిపించరని వారి ప్రేమాభిమానాలు తమ కుటుంబం ఎన్నటికీ మర్చిపోదని వెల్లడించారు. నార్సింగి మెయిన్ రోడ్ నుండి సేవాలాల్ ఆలయం వరకు సిసి రోడ్ ఏర్పాటు చేయాలని గిరిజనులు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లగా రోడ్డు మంజూరు కి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు గౌస్, శ్రీకాంత్ అప్ప,పూల్ సింగ్, సాక్రు నాయక్,శ్రీనివాస్ ,రమేష్ నాయక్, సేవలల్ ,అశ్విని, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

# దేశ హితం కోసం కలిసి ఉద్యమిద్దాం



భారత్ బంద్ ను జయప్రదం చేయండి.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష నాయకుల సమావేశం ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జరగబోయే భారత్ బందును మధిర పట్టణ ప్రజలు సహకరించి సంపూర్ణ మద్దతు తెలుపవలసిందిగా నాయకులు కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అవినీతి, దోపిడీ గుణం, అధికార దర్పం తలకెక్కిన నియంతల కబంధహస్తాల నుండి దేశాన్ని కాపాడుకునేందుకు ప్రజలు దండు కట్టాలి. బ్రిటిష్ వాళ్ళను తరిమికొట్టిన స్వాతంత్ర్య సంగ్రామం, రజాకార్లను తరిమికొట్టిన తెలంగాణ సాయుధ పోరాటాలే స్ఫూర్తిగా భారత్ బంద్‌లో పాల్గొనడానికి ప్రజలు ముందుకు రావాలి అన్నారు. 10 సంవత్సరాల్లో బీజేపీ దేశాన్ని ఆగం చేసిన తీరూ, జాతీయ ఆస్తులను ఒక్కరిద్దరు బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టిన వైనం, అమలు కాని ఎన్నికల హామీలు, అడ్రస్ లేని అచ్ఛే దిన్, పెరిగిన నిరుద్యోగం, తగ్గిన జీడీపీ, పెగాసస్ గూఢచర్యం, రఫేల్ కుంభకోణం, కరోనా వైఫల్యాలు, రైతుల పాలిట శాపంగా మారిన నల్ల వ్యవసాయ చట్టాలు తదితర ప్రజావ్యతిరేక విధానాల నుండి ఈ దేశాన్ని కాపాడుకోవటానికి కలిసికట్టుగా నడుం బిగిస్తున్న సందర్భమిది కావున లిమదిర పట్టణంలోని వ్యాపారస్తులు, హోటల్ యజమానులు, విద్యా సంస్థలు, సినిమా హాళ్లు, పెట్రోల్ బంకులు,బ్యాంక్ లు, ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు, చిరు వ్యాపారస్తులు, రాజస్థాన్ టీ స్టాల్ వాళ్లు ,టిఫిన్ బండ్లవారు ప్రతి ఒక్కరూ ఈ బందులో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి సిపిఐ మండల కార్యదర్శి ఉట్ల కొండలరావు సిపిఐ డివిజన్ కార్యదర్శి చేకూరి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పారుపల్లి విజయకుమార్, నిడమనూరు వంశీకృష్ణ, పతేపరపు సంగయ్య పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, పగిడిపల్లి డేవిడ్, ఆదిమూలం శ్రీనివాసరావు, రామారావు మరీదు పరమయ్య, కృష్ణారావు, మోహన్ రావు వంగవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబుల లక్ష్మారెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ చింతరేవుల ఆంజనేయస్వామి రథోత్సవం

లి శ్రీఆంజనేయస్వామి ఆలయానికి పొటెత్తిన భక్తులు

ప్రజా గొంతుక గద్వాల టౌన్ :



జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలోని శ్రీ చింతరేవుల ఆంజనేయ స్వామి ఆలయ పుణ్యక్షేత్రం . శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. వేలాది మంది భక్తులు తరలివస్తుండ డంతో దారులన్ని భక్తులతో కిక్కిరిసిపోయింది. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇతర ప్రాంతాల నుండి భక్తులు బ్రహ్మోత్సవాలకు వచ్చి ప్రతిరోజు జరిగే స్వామివారి కళ్యాణోత్సవం తిలకించి భక్తులు పుణీతులవుతున్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన స్వామివారి రథోత్సవం బుధవారం రాత్రి 11 గంటల నుంచి గురువారం తెల్లవారు జామున వరకు జరిగింది. రథోత్సవానికి వచ్చే భక్తులతో పాటు బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో జనసంద్రంగా మారింది. ఇసుకేస్తే రాలనంత భక్తజన సందోహం మధ్య స్వామివారి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. స్వామివారి రథోత్సవంలో భాగంగా ముందుగా స్వామివారి ప్రధాన గుడి నుండి ఊరేగింపుగా స్వామివారిని తీసుకెళ్లారు. ఈసందర్భంలో శ్రీఆంజనేయస్వామి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. రథోత్సవంపై స్వామివారి రాగానే ప్రధాన అర్చకులు రథానికి ప్రత్యేక పూజలు చేశారు. కాగా స్వామివారి రథాన్ని లాగడానికి భక్తులు పోటీపడ్డారు. వారం రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు దాదాపు పరిసర ప్రాంతాల ప్రజలు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా గద్వాల పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈనెల 12న ప్రారంభమైన శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 19వ తేదీ వరకు జరగనున్నాయి.

## భద్రాచల ప్రాంత సమస్యపై గలమెత్తిన డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



భద్రాచలం గోదావరి వరద వల్ల భద్రాద్రి పట్టణం గతంలో కొన్ని కాలనీలలో నీరు చేరి మునిగిపోయిందని గోదావరి కరకట్ట మంజూరు చేయాలని అదేవిధంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రి పూర్తిస్థాయి లో వైద్యులను సిబ్బందిని నియమించి భద్రాచల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని అసెంబ్లీలో మన ప్రాంత సమస్యపై గలమెత్తిన భద్రాచల ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

## భద్రాచలం అంబేద్కర్ ప్రెస్ క్లబ్ ఆవిర్భావం

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

భద్రాచలం పట్టణంలో నూతనంగా అంబేద్కర్ ప్రెస్ క్లబ్ గురువారం ఆవిర్భావ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలవల రాజా పెరియర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో చెడుని వెలికి తీయడంలో ముందంజలో ఉండాలని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేయాలన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని పునికి పుచ్చుకొని ముందుకు సాగాలని అన్నారు. పాత్రికేయులు ప్రతి ఒక్కరు ప్రజలపట్ల బాధ్యతగా ఉంటూ అనేక కథనాలు ప్రభుత్వానికి చేరవేయాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన అంబేద్కర్ ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా మహిసాక్షి రామాచారి గౌరవ అధ్యక్షులుగా పవన్ ( టుడే నైన్ న్యూస్) ( షణ్ముఖ వెలుగు తెలుగు దినపత్రిక) జనరల్ సెక్రెటరీ. ఎస్ రామలింగేశ్వరరావు( నిర్భయ వార్త) సెక్రెటరీగా ప్రవీణ్ ( చార్మినార్ జిల్లా స్టాపర్) పి రవీందర్ ( చార్మినార్ టీవీ ) పీ రవి ( అక్షర విజేత) అహమ్మద్( స్టేట్ న్యూస్ ) టీ సాయి. ముదిగొండ రాజేష్. ( ఆర్.టి.ఐ నిఘా న్యూస్) విలేకరులు తదితరులు పాల్గొన్నారు.




## చర్ల పోలీస్ స్టేషన్ నూతన సీఐగా రాజు వర్మ

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి



చర్ల పోలీస్ స్టేషన్ నూతన సీఐగా రాజు వర్మ బాధ్యతలు చేపట్టారు. పార్లమెంటు ఎన్ని కల నేపథ్యంలో ఇటీవల జరిగిన పోలీసుల బదిలీలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న సిఐ రాజగోపాల్ హన్మకొండ జిల్లా, పర్వతగిరి సీఐగా బదిలీ కావడంతో, ఆయన స్థానం లో కొత్తగూడెంలో స్పెషల్ బ్రాంచ్ సిఐగా పనిచేస్తున్న రాజు వర్మను చర్ల సిఐ గా నియమించడంతో ఆయన బుధవారం పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టడానికి విచ్చేస్తున్న రాజు వర్మకు చర్ల ఎస్ఐలు టివిఆర్ సూరి,ఆర్ నర్సిరెడ్డిలు తమ సిబ్బందితో కలిసి స్వాగతం పలికారు. అనంతరం సీఐ రాజు వర్మ చర్ల సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లా డుతూ గతంలో తాము ఇక్కడ నాలుగు సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉండడంతో ఏజెన్సీ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉందని, మావోయిస్టు కార్యక లాపాల కట్టడిలో మరియు శాంతిభద్రతల పరిరక్షణలో వెనుకంజ వేసేది లేదని, అన్నారు. మండలంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు శాంతి భద్రతలు పరిరక్షణలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుళ్లు రాంబాబు,రాంకీ, పోలీస్ సిబ్బంది రవీంద్ర,ఉపేంద్ర,బాలు,నాగరాజు, నరేష్,కంప్యూటర్ ఆపరేటర్ రాము. తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా సఖీ కేంద్రం

ప్రజా గొంతుక గద్వాల టౌన్




గద్వాల పట్టణంలోని ప్రియదర్శిని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళా అవగాహన సదస్సు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలేజీ ప్రిన్సిపల్ సంపత్ కుమార్ సిడిపిఓ హేమలత హాజరైనారు. ఈ సందర్భంగా సిడిపిఓ హేమలత మహిళా విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎన్నో రకాలుగా సమస్యలను ఎదుర్కొంటున్నారు . వాటి పరిష్కారం కోసం, మహిళల రక్షణ కోసం ప్రభుత్వము ఎన్నో సహాయ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నది అని అన్నారు. అందులో భాగంగానే షీ టీమ్స్ అని భరోసా సెంటర్స్ అలాగే సఖి కేంద్రం వంటి సంస్థలను ఏర్పాటు చేసి సేవల అందిస్తున్నది అని చెప్పారు. ఈ సేవలను సమాజంలోని మహిళలు, విద్యార్థినీలు ఉపయోగించుకొని రక్షణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కవిత , సి డబ్ల్యూ సి మెంబర్ జయ భారతి , షీ టీమ్స్ ఎస్ ఐ శైలజ , హబ్స్ నుంచి జ్యోష్ణ, భరోసా సిబ్బంది శ్వేత, సఖి సెంటర్ కేస్ వర్కర్ స్వాతి, ఐసిపియస్ లీగల్ కౌన్సిలర్ శివ, చైల్డ్ లైన్ సభ్యులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు డా.కోట రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు





ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులు దివ్వెల వీరయ్య కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తక్కెళ్ళపాడు గ్రామంలో ముక్కెర వెంకట్రామిరెడ్డి ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో శీలం శ్రీనివాస రెడ్డి, గద్దల శ్రీనివాసరావు, శీలం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి మూడు నుండి మంచిర్యాల జిల్లా బీసీ చైతన్య యాత్ర!

కరపత్రాలు విడుదల చేసిన బీసీ ఐక్యవేదిక నాయకులు
బీసీ బిడ్డలు ఐక్యంగా ఉద్యమించాలి
బీసీ ఐక్య వేదిక కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల :

గురువారం బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో.మార్చి మూడవ తారీకు నుండి బీసీ చైతన్య యాత్ర కొనసాగనున్నదని బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. బీసీ భవన్ లో కరపత్రాల ఆవిష్కరణ చేసినారు అనంతరం. వారు మాట్లాడుతూ అమరవీరుల స్థూపం దగ్గర నుండి బీసీ చైతన్య యాత్ర ప్రారంభం కానున్నదని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సామాజిక న్యాయ జేఏసి కన్వీనర్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా రానున్నారు. జిల్లాలోని బీసీ వర్గాల వారందరిని ఐక్యపరిచి ఉద్యమాన్ని కొనసాగించడానికి బీసీ ఐక్యవేదిక పనిచేస్తున్నదని తెలిపారు. బీసీల ఉమ్మడి సమస్యల సాధన కోసం గతంలో ఎన్నో పోరాటాలు చేపట్టామని, ఐక్యవేదికను మరింత బలోపేతం చేసుకొని హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించడానికి ముందుకు రావాలని జిల్లాలోని బీసీ వర్గాల ప్రజలను ప్రజాస్వామిక వాదులను వారు కోరారు. కేంద్రప్రభుత్వం బీసి జనాభా లెక్కలను వెంటనే చేపట్టి, జనాభాకు అనుగుణంగా బీసి రిజర్వేషన్లు పెంచాలని, మండల్ కమీషన్ చేసిన అన్ని సిఫార్సులను అమలు చేయాలని డిమాండు చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక కన్వీనర్ వడ్డెపల్లి మనోహర్, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, సీనియర్ బీసీ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, అఖిల గాండ్ల తెలికుల సంఘం జిల్లా అధ్యక్షులు బుద్ధి చంద్రమౌళి, కురుమ సంఘం జిల్లా నాయకులు సమ్ము రాజన్న, బీసీ నాయకులు మొగిలి లక్ష్మణ్, సోమయ్య, భూమన్న, చిందం వెంకటేష్, ఆవునూరి పోచం తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్




ప్రజా గొంతుక గద్వాల టౌన్

జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని గట్టు మండల కేంద్రం, తప్పెట్లమోర్స్,మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, అమరావాయి గ్రామంలో,గద్వాల పట్టణంలోని రాఘవేంద్ర స్వామి మఠంలో,ఎస్వీ ఇవెంట్ హాలో,అయిజ లోని వేంకటేశ్వర ఫంక్షన్ హాల్, శ్రీకృష్ణ ఫంక్షన్ హాలో జరిగిన వివాహ వేడుకలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి,అల్వాల రాజశేఖరరెడ్డి, వై.సత్యారెడ్డి,పెదొడ్డి రామకృష్ణ, కొత్త గణేష్,పెద్దపల్లి శివ,పాల రాముడు,శంకర్,రహీం తదితరులు ఉన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవం

– సేవాలాల్ బోధనలు ప్రజలందరికీ అనుసరణీయమే
– డా. కొర్ర ఈశ్వర్ లాల్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట

ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగులలో మొదటిసారిగా 285వ శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవం బంజారా అధ్యాపకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పూజారిగా డాక్టర్ కోర్ర ఈశ్వర్ లాల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్రం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాబేరా, కాతూన్, కళాశాల అధ్యాపకులు రవి,దూప్ సింగ్, వెంకటయ్య ,అశోక్,జాన్ బాబు,డాక్టర్ కృష్ణ,గోపాల్ , కిరణ్,మల్లయ్య,గోపాల్, ముంతాజ్,గాయత్రి,శ్రీను నాయక్,లక్ష్మణ్ స్వామి,పర్జాన, లలిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి ఎంపీడీవోగా నాగంపల్లి వీరేశం




ప్రజా గొంతుకు న్యూస్// భీమదేవరపల్లి

భీమదేగిరిపల్లి మండలం నూతన ఎంపీడీవోగా నాగంపల్లి వీరేశం బాధ్యతలు స్వీకరించారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా బదిలీలో భాగంగా గీసుకొండ మండల ఎంపీడీవోగా పని చేసిన వారు భీమదేవరపల్లి మండలనికి బదిలీపై వచ్చారు. గత ఎంపీడీవో భూపాలపల్లి జిల్లా ములుగు ఘనపూర్ మండలానికి బదిలీపై వెళ్లారు. నూతన ఎంపీడీవోకు ఎంపీపీ జక్కుల అనీత, మండల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు కలిసి ఎంపీడీవో కు స్వాగతం పలికి అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా మండల ప్రజలు సహకరించాలాని కోరారు.

## తీన్మార్ మల్లన్నని మర్యాదపూర్వకంగా కలిసిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్



హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హెూటల్ లో తీన్మార్ మల్లన్న ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, ఏ కే ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ అందించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ వారితో పాటు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,హెడ్ మాస్టర్ కట్టెబోయిన సైదులు మన్నెం కోటి పాల్గొన్నారు.

## మేము "సైతం గ్రామం కోసం"

పిఎన్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య) :

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం సుబ్యానాయక్ తాండలో గిరిజన మహిళ అస్లమ్మ మృతికి కుటుంబ సభ్యులకు పిఎన్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ సంతాపం తెలియజేసి అంతక్రియలకు ఆర్థిక సాయం అందించినారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ శుభనాయక్ తండలో అస్లిమ్మ అనే గిరిజన మహిళ మృతి చెందడం బాధాకరమైన అన్నారు.ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మేము "సైతం గ్రామం కోసం" అనే కార్యక్రమంలో భాగంగా అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్ల ఆంజనేయులు, చివరి రాములు, కొండ నర్సింలు,దండ ఆంజనేయులు,భోజ్య నాయక్, తులసి నాయక్,బావ సింగ్,శంకర్, మోహన్,భాష,శ్రీదర్, కుటుంబ సభ్యులు,తండా ప్రజలు ఉన్నారు.

## ఎల్లమ్మ పండగ పూజలో పాల్గొన్న గోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...



మండలంలోని పాశం వారి గూడెం గ్రామంలో గోపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ పండుగను నిర్వహించారు గురువారం బాపని ఎల్లమ్మ కళ్యాణం కన్నుల పండుగ గానిర్వహించారు అనంతరం పండుగ సందర్భంగా పలువురికి ఆర్థిక సాయం అందజేశారు పూజా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ తో పాటు మంథని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ

ప్రజా గొంతుక పెద్దపల్లి :



ఫిబ్రవరి 19న సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు మంథని తహసిల్దార్ కార్యాలయంలో రెండు చోట్ల ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథని డివిజన్ సంబంధించి మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పాల్గొంటారని తెలిపారు. జిల్లా కేంద్రంలో, మంథని డివిజన్ కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ అర్జీలను సమర్పించవచ్చు అని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు కలెక్టరేట్ లో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో, మంథని డివిజన్ అధికారులు డివిజన్ కేంద్రంలోని మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉండే విధంగా సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

### విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో

# కళాశాల క్యాంపస్ కీలక పాత్ర

సీనియర్లు జూనియర్ విద్యార్థులకు గైడ్ లాగా, పెద్ద మనిషి లగా, సోదరులుగా మార్గదర్శకంగా ఉండాలి

ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా మార్చడానికి విద్యార్థులు కృషి చేయాలి: సీపీ ఎం. శ్రీనివాసులు ఐపిఎస్.,

ప్రజా గొంతుక పెద్దపల్లి :





గోదావరిఖని లోని మెడికల్ కాలేజీ లో యాంటీ ర్యాగింగ్ మరియు యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో ఎం. శ్రీనివాసులు ఐపిఎస్., (డిఐజి ) విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ పై యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి అవగాహన సదస్సుకు హాజరైన సుమారు 400 మంది విద్యార్థుల చేత ఏంటి రాగ్గింగ్ ప్లేడ్జి వె , ది స్టూడెంట్స్ , టీచింగ్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ అఫ్ థిస్ కాలేజీ ఫమిలీ రిసాల్వ్ టూ టేక్ ఏ ప్లేడ్జి టుడే థాట్ వె వితౌస్టాండ్ యునైటెడ్ ఇన్ మేకింగ్ థిస్ కాలేజీ "రాగ్గింగ్ ఫ్రీ " కాలేజీ అండ్ వె విల్ నాట్ ఇన్వొల్వె ఇన్ రాగ్గింగ్ ఐతేర్ ఇన్ డీడ్ , యాక్షన్ అండ్ థాట్ ఇన్ ఔర్ పర్సనల్ లివ్స్ . వె విల్ ప్రమోట్ ఫ్రాటర్నిటీ అండ్ బ్రదరహుడ్ విత్ డిగ్నిటీ టూ మార్క్ థిస్ కాలేజీ ఏ "రాగ్గింగ్ ఫ్రీ " కాలేజీ . ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులను ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ.. బాధ్యతలు తీసుకున్న రోజునే మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ ఘటన తనను కలిపివేసిందని, వెంటనే మెడికల్ కళాశాల విద్యార్థులకు కౌన్సిలింగ్, సలహాలు ఇవ్వడం కాకుండా, భవిష్యత్తులో ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించరించాలి అనే ఉద్దేశంతో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాలలు విద్యార్థుల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండేలా చూసుకోవాలని సీపీ సూచించారు. రామగుండం పోలీసులు, అన్ని విద్యాసంస్థల ఆధ్వర్యంలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తామన్నారు. ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడడం విద్యార్థుల భవిష్యత్తును పాడుచేసే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు తమ జూనియర్‌లను సోదరులుగా, గైడ్ లాగా, పెద్ద మనిషి లగా, ఉంటూ వారికి అండగా ఉండాలని, వారికి సహకరించాలని విద్యార్థులకు సూచించారు. ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్ శిక్షార్హమైన నేరమని సీపీ పేర్కొన్నారు. విధ్యార్థులు ర్యాగింగ్ వంటి హీనమైన చర్యలకు దూరంగా ఉండాలని, తమ భవిష్యత్తు నిర్మాణం కోసం కళాశాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కళాశాలలో ప్రత్యేక పోలీస్ టీం లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని కళాశాలలో షీ టీమ్ బృందాలు మఫ్టిల్లో తిరుగుతూ, బాడీ కెమెరాలతో రికార్డ్ చేస్తూ నిరంతర నిఘా ఉంటుందన్నారు. ఇలాంటి ఆకతాయి పనులు గాని ర్యాగింగ్, ఈవ్ టిసింగ్ వంటి చేసినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డేగ కళ్ళతో నిరంతరం నిఘా ఉంటుందన్నారు. సీపీ పోలీస్ అధికారులు, మెడికల్ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి "ర్యాగింగ్ అనేది నేరం" అనే వార్నింగ్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డా.ఎం.చేతన ఐపీస్ డీసీపీ పెద్దపల్లి, డా.హిమబిందు సింగ్ ప్రిన్సిపాల్ సిమ్స్ రామగుండం, ఎం.జ్యోతి పబ్లిక్ ప్రాసిక్యూటర్ సెషన్స్ కోర్టు పెద్దపల్లి,పెద్దపల్లి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ నుండి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్ కమలాకర్ సీడీపీఓ పెద్దపల్లి, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, షీ టీం ఎస్సైలు రాజేంద్రప్రసాద్, హైమ, గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు శరణ్య సుగుణాకర్, స్వామి, షీ టీమ్ సభ్యులు, మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు ,

## మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభలను బహిరంగ సభను జయప్రదం చేయండి

ఎంపీటీసీ మడకం విజయ

ప్రజా గొంతుక ఫిబ్రవరి 15 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గద్దం వెంకటేష్



ములకలపల్లి మండలంలో జగన్నాధపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ మండల కమిటీ సభ్యురాలు ఎంపీటీసీ మడకం విజయ ఆధ్వర్యంలో మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభల మరియు బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీటీసీ మడకం విజయ మాట్లాడుతూ.భారతదేశంలో ఫాసిస్ట్ ప్రమాదం పెరుగుతోందని.ఈ తరుణంలో విప్లవకారులంతా ఐక్యమై పోరాడలని పిలుపునిచ్చారు.గాత ఆరు నెలలుగా దేశంలోని మూడు విప్లవ పార్టీలు ఐక్యత చర్చలు కొనసాగిస్తున్నాయని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా,సీపీఐ ఎంఎల్ ఆర్ఐ,పిసిసి,సిపిఐ ఎంఎల్,పార్టీలు ఐక్యమవ్వాలని నిర్ణయించుకున్నాయని అందులో భాగంగానే ఐక్యత మహాసభను మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మంలో జరప నున్నామని మాట్లాడారు,పార్టీ కార్యకర్తలు రెండు నెలల పాటు ప్రచారం,నిర్మాణం,ఫండ్ సేకరణలో కృషిని కొనసాగించాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు.దేశంలో ధనవంతులు పెరుగుతున్నారని, వ్యవసాయంలో మార్పులు వస్తున్నాయని,మారిన పరిస్థితులను అర్థం చేసుకొని విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకోవాల్సిన విప్లవకారులు కాలం చెల్లిన పాత విధానాలని అనుసరించటం వల్ల ప్రజలకు దూరమవుతున్నారని.మూడు విప్లవ పార్టీలు మారిన పరిస్థితుల కనుగుణంగా విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకుంటాయని అందుకోసమే మార్చి మూడు,నాలుగు,ఐదు తేదీలలో దేశ నిర్దిష్ట పరిస్థితులను చర్చించుకుని ఐక్యమై దేశంలో బలమైన ఉద్యమానికి పునాదులు వేయనున్నామని.దేశంలో పాలకులు అధికారాన్ని నిలబెట్టుకొనుటకు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని,సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా మనం పోరాడాలని అన్నారు.పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక,రైతు వ్యతిరేక,విద్యార్థి,యువజన వ్యతిరేక,మహిళా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలకు సిద్ధమవ్వాలని అన్నారు.దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని నల్ల చట్టాలను కార్మిక కోడ్ లను తీసుకువచ్చి శ్రమజీవుల హక్కులను కాలరాస్తుందని సంపాదను సృష్టించే కష్టజీవులకు తిండి లేకుండా చేస్తుందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కనకం వెంకటేష్ మాడకం రాజబాబు స్వోయం వెంకటేష్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ చూపిన బాటలో యువత నడవాలి

– బీజేపీ నేత,టాలీవుడ్ నటుడు అభివన్ సర్దార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట





నేటి యువత సంత్ సేవాలాల్ చూపిన బాటలో నడవాలని బీజేపీ నేత,టాలీవుడ్ నటుడు అభివన్ సర్దార్ అన్నారు. గురువారం సేవదాస్ గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక గిరిజన పెద్దలతో కలసి సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల అర్పించారు. బీజేపీ నేత,టాలీవుడ్ నటుడు అభివన్ సర్దార్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ జయంతిని దేశ వ్యాప్తంగా బీజేపీ వైభవంగా నిర్వహిస్తోందన్నారు. బ్రిటిష్ వారు అధికార దుర్వినియోగంతో మత మార్పిడులకు పాల్పడ్డారని తెలిపారు. బ్రిటిష్ మత మార్పిడులకు వ్యతిరేకంగా సంత్ సేవాలాల్ పోరాటం చేశారని గుర్తు చేశారు.సాంఘీక దురాచారాలను రూపు మాపెందుకు అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. నేటి యువత సంత్ సేవాలాల్ చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. సంత్ సేవాలాల్ తెలుగు రాష్ట్రాల్లో జన్మించి.. ఉద్యమాన్ని ప్రారంభించారని అన్నారు. బంజారా సమాజం యొక్క హక్కులు, ఆర్థిక స్వావలంబన కోసం బీజేపీ పని చేస్తుందన్నారు. ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధి కోసం కార్యాచరణ రూపొందించామన్నారు. బంజారా సమాజం యొక్క అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన,ఉద్యోగ,వివిధ విభాగల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ చైర్మన్ దంపతులకు ఘన సన్మానం

ప్రజా గొంతుక గద్వాల టౌన్



ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు పద్మావతమ్మ దంపతులకు హైదరాబాదులో ఘనంగా సన్మానం చేశారు. హైదరాబాద్ లోని కూకట్పల్లి నిజాంపేట్ సెవెన్ హిల్స్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 19వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో ఈ నెల 10 నుండి 15 వరకు శ్రీ పద్మావతి గోదా వెంకటేశ్వర స్వామి 19వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా హాజరైన ప్రహల్లాదరావు పద్మావతమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి శాలువా తో ఘనంగా సన్మానం చేశారు.

## ఖో ఖో క్రీడలో నైపుణ్య శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

–జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ఖో-ఖో క్రీడలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొనుటకు ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ గ్రామంలో ఖేలో ఇండియా సెంటర్ ( ఖో-ఖో గేమ్) మంజూరు అయిందని, దీనిని తెలంగాణ క్రీడా ప్రాంగణం సుల్తానాబాద్ (మినీ స్టేడియం) గ్రౌండ్ లో గెల్లు మధుకర్ యాదవ్ అంతర్జాతీయ ఖో-ఖో క్రీడాకారుని ఆధ్వర్యం లో శిక్షణా శిభిరం నిర్వహించబడుతుందని తెలిపారు.ఖో-ఖో క్రీడలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనుకునే ఆసక్తి కలిగిన బాల, బాలికలు తమ ఆధార్ జిరాక్స్ కాపీ తో గెల్లు మధుకర్ యాదవ్ సెల్ నెంబర్ 7995078488 ను సంప్రదించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

సేవలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక //ప్రతినిధి//మహేశ్వరం// ఫిబ్రవరి 15



సేవాలాల్ మహారాజ్ 285 జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర పర్యటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ తో పాటు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మరియు బిజెపి నాయకులు గిరిజన సోదరులు పాల్గొన్నారు.




## అగ్రిటెక్ సౌత్ 2024 ఎగ్జిబిషన్ కు ఆహ్వానం

వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఆదిరెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ఫిబ్రవరి 16 నుండి 18 వరకు హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో అగ్రిటెక్ సౌత్ -2024 ఎగ్జిబిషన్, సదస్సు నిర్వహిస్తున్నట్లు, ఇట్టి కార్యక్రమాన్ని రైతులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

భారత పరిశ్రమల సమాఖ్య (సి.ఐ.ఐ.) ఆధ్వర్యంలో వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక అభివృద్ధిని రైతులకు పరిచయం చేయడానికి సదస్సు నిర్వహిస్తున్నట్లు అగ్రిటెక్ సౌత్-2024 లో వ్యవసాయ ఉత్పత్తులు వాటి పెంపకం, పునరుత్పత్తి వ్యవసాయం, పశు సంరక్షణ, చేపల పెంపకం, కోళ్ల పెంపకం, ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ యాంత్రీకరణ, పోషక భద్రత, ఉద్యాన పంటలు, సమీకృత వ్యవసాయ పద్ధతులు, రైతు ఉత్పాదన సంస్థలు, అగ్రి స్టార్టప్ ల గురించి చర్చలు జరుగుతాయని, సంస్థల సాంకేతిక అభివృద్ధి ప్రదర్శన ఎగ్జిబిషన్లో ఉంటుందని తెలిపారు.విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ రసాయనాలు, వ్యవసాయ పరికరాలు, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, సేంద్రియ వ్యవసాయం, వ్యవసాయంలో డిజిటల్ సాంకేతికత లపై రెండు రోజులపాటు కాన్ఫరెన్స్ సెషన్స్ ఉంటాయని, అగ్రిటెక్ సౌత్ 2024 సందర్శించడానికి రైతులను సాధారణంగా ఆహ్వానిస్తున్నట్లు ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకుని జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో రైతులు సందర్శించాలని, మరిన్ని వివరాల కోసం డానియల్ జార్జ్ సెల్ : 9849114758, ప్రణీత సెల్ 9849470365 లను సంప్రదించాలని ఆదిరెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## మధిర, ఎర్రుపాలెం మండలాల గృహ విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతి త్వరలో అమలు చేయబోయే గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించు వినియోగదారులను లబ్ధిదారులుగా గుర్తించు ప్రక్రియలో భాగంగా విద్యుత్ శాఖ సిబ్బంది మీ గ్రామాలకు ,మండల కేంద్రం మరియు మునిసిపాలిటీ పరిధిలో అన్ని వీధులకు విచ్చేయుచున్నారు. కావున మీరు మీ కరెంట్ బిల్, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ (ఫుడ్ సెక్యూరిటీ కార్డు) మరియు ప్రజా పాలనలో దరఖాస్తు చేసిన రసీదుతో మీ వివరాలను ఆన్లైన్ చేయించుకోగలరని కోరుచున్నాము. గ్రామాలలో గాని, పట్టణ ప్రాంతంలో గాని మేము వచ్చినప్పుడు సకాలంలో ఆన్లైన్ చేయించుకోలేని వినియోగదారులు మధిరలో విద్యుత్ బిల్లులు చెల్లించు విద్యుత్ రెవిన్యూ కార్యాలయము నందు మీ వివరాలు అందజేసి ఆన్లైన్ చేయించుకోగలరని వివరాల నమోదుకు చివరి తేదీ 17-02-2024అని మధిర విద్యుత్ శాఖ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీమతి ఎం. అనురాధ తెలియజేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి



( ప్రజా గొంతుక న్యూస్ జుక్కల్ ఫిబ్రవరి 15)

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని భద్రల్ తండాలో బంజారుల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సేవలాల్ మహారాజ్, భవాని మాత ఆలయం వద్ద ప్రత్యేక పూజలు హెూమము నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కమల్ కిషోర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నౌషా నాయక్, మైనార్టీ సీనియర్ నాయకుడు పాషా సెట్, వార్డ్ మెంబర్ భానోత్ రాజు, సెట్ కర్ సాహిత్, ఎంపీటీసీ సురేష్, బాబు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి చర్ల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఈరోజు బంజారా ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా ఆయన పటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి,ఘనంగా నిర్వహించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ యాజమాన్యం. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శకుంతల, వైస్ ప్రిన్సిపల్ జ్యోతి, ఐటి. శివ శంకర్, మనోహర్, చంద్రశేఖర్, రవి, జస్వంత్, రాజు, వినోద్ కుమార్, శంకర్, రాంబాబు, విజయరామ్, అరుణ, పుష్పలత, అనసూర్య, హరిత విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి

అఖిలపక్ష పార్టీల పిలుపు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండలంలో తూరుబాక నుండి మొదలుకొని పర్ణశాల వరకు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నేడు జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని వ్యాపారస్తులను చిరు వ్యాపారస్తులను రైతులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిలపక్ష పార్టీ నాయకులు కోరారు, కనీస వేతన చట్టం ప్రకారంగా 26 వేల రూపాయలు కార్మికులు వేతనాలు ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని ఈ స్కీమును పట్టణాలకు కూడా వర్తింపు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు రేపు జరిగే గ్రామీణ భారత బందులో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు పిలుపునివ్వడం జరిగింది ప్రభుత్వ అధికారులు వ్యాపారస్తులు చిరు వ్యాపారస్తులు అందరు కూడా ఈ బందులో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొమరం దామోదర్ రావు, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్, ఎమ్మెల్ ప్రజాపందా మండల కార్యదర్శిసాయన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, జిల్లా నాయకులు యలమంచి శ్రీను బాబు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కెల్ల వేణు, కాకా కృష్ణ, ముత్యాలరావు, త్రినాధ్, రామకృష్ణ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్






ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభందిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి జిల్లాలోని ఎస్సారెస్పీ కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముందుగా జూలపల్లి మండలం కుమ్మరికుంట వద్ద గల డీ- 83 కాల్వ ఎస్కేప్, ధర్మారం మండలంలోని మల్లాపూర్ వద్ద డీ 83 కాల్వ, హుస్సేన్ మియా వాగు రోడ్డు క్రాసింగ్ , చొప్పదండిలోని రేవెల్ల కాకతీయ కెనాల్ 116.2 కిలో మీటర్ వద్ద డీ 83 ఆఫ్ టేక్ సందర్శించి సాగునీటి విడుదల వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రైతులకు సాగునీటి విడుదల అంశంలో అందించిన సమాచారం ప్రకారం కట్టుదిట్టంగా ఆయకట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నీటి వృధా కాకుండా సమర్ధవంతంగా వినియోగిస్తూ ఆయకట్టుకు సాగునీరు అందించాలని, గతంలో మంచి ఫలితాలు అందించిన ఉత్తమమైన పద్ధతులను వినియోగించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, ఎస్ఈ నీటి పారుదల శాఖ సత్యరాజ్ చంద్ర, ఈఈ నీటి పారుదల శాఖ సుల్తానాబాద్ ప్రసాద్, ఈఈ నీటిపారుదల శాఖ పెద్దపల్లి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బంజారాలను జాగృతి పరచిన గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్

ఎన్జీవో ఫౌండర్ జీవన్ నాయక్



ప్రజా గోంతుక న్యూస్ ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ సెవెన్ హార్ట్స్ ఆర్గనైజేషన్ ఎన్జీవో కార్యాలయం ముందు బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి సందర్భంగా బోగ్ భండార్ పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్జీవో ఫౌండర్ జీవన్ నాయక్ పూజా నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. జీవన్ నాయక్ మాట్లాడుతూ బంజారాల శాంతియుత జీవన మార్గంలో నడిపిన, జన జాగృతి చేసిన మహానుభావుడు గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమ్ అద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ మదన్ లాల్ జాదవ్, గిరిజన సంఘం నాయకులు మోహన్ నాయక్, వినోద్ చౌహాన్, పవన్, ముకేష్, శివ, అఖిలేష్, రాహుల్, తిరుపతి , జై సింగ్, రాజ్ కుమార్, మహిపాల్, సాయి నిఖిల్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

## అమీర్ పేట్ గ్రామ నూతన తాసిల్దారుగా విజయలక్ష్మి

నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక //ప్రతినిధి// మహేశ్వరం //ఫిబ్రవరి15 :

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో నూతన తాసిల్దార్ గా విజయలక్ష్మి బాధ్యతలు తీసుకోవడం జరిగింది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ యాదయ్య, ఆవుల యాదయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ రాజేందర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి ఎర్ర నవీన్ కుమార్, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధర్మ బిక్షం జయంతి వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి డిండి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి గౌడ జాతి ముద్దుబిడ్డ నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మ బిక్షం జయంతి సందర్భంగా డిండి మండల కేంద్రంలో ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జయంతిని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ధర్మ బిక్షం అని అన్నారు బహుజనులకు ఎన్నలేని కృషి చేసిన ఘనత బహుజన బిడ్డ అయినటువంటి ధర్మ బిక్షం కు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం డిండి పట్టణ అధ్యక్షులు బాదమోని శ్రీనివాస్ గౌడ్, బాదమోని మాధవ్ గౌడ్, సుంకరి చంద్రయ్య గౌడ్, బాదమోని సాయి గౌడ్,రాకేష్ గౌడ్,బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఏ టీ కృష్ణ,సముద్రాల రమేష్,బాలయ్య, పొలం శేఖర్, పోలా రాంబాబు,కర్రె బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద నూతన ఎస్ఐ కి శాలువా కప్పి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



(ప్రజా గొంతుక న్యూస్ జుక్కల్, ఫిబ్రవరి 15)

కామరెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలో రక్షకభటుల నిలయంలో నూతన ఎస్ఐ బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ మోహన్ రెడ్డి,ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిసన్మానించారు. సిద్దిపేట్ నుండి బదిలీపై బిచ్కుందకు వచ్చినట్లుఆయన తెలిపారు. బిచ్కుంద నుంచి బదిలీపై కామరెడ్డి వి ఆర్ కు వెళ్లిన ఎస్ఐ బి. మురళి,ఈ సందర్భంగా తనకు కృతజ్ఞతలు తెలిపిన వరిపట్ల వర్షం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి కమల్ కిషోర్,రాజ్ సెట్, మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ పాషా సెట్, షాహిల్ షెట్కర్, ఎంపిటిసి అవార్ సురేష్, సాయిని బసవరాజ్, దర్పల్ గంగాధర్,గంగారం, తదితరులు పాల్గొన్నారు.

## సఫాయి కార్మికుల సేవలు అమోఘం

తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

గ్రామాల్లో అన్ని వీధుల గుండా నిరంతరం శుభ్రంగా ఉంచుతూ అలాగే డ్రైనేజీలను కూడా శుభ్రపరుస్తూ గ్రామానంతటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ మనలో ఒకరిగా జీవిస్తున్న సఫాయి కార్మికుల సేవలు అమోఘం అని కల్లూరు తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య అన్నారు.గురువారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక అధికారి ఆదిత్య ప్రకాష్ మరియు గ్రామ ఎంపీటీసీ లతా రమేష్, కార్యదర్శి. ప్రశాంత్, అంగన్వాడి అధ్యాపకురాలు సంధ్య, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు వి సంధ్య లో పాల్గొని కర్మాచార్యులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రత్యేక ఆఫీసర్ ఆదిత్య మాట్లాడుతూ సపాయి కార్మికుల సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో వెంకటేష్,రసూల్, రాజారెడ్డి,లక్ష్మి ,శేఖర్, ఆశయ, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి సమస్యలు రాకూడదు

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో గురువారం పత్తి కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా పత్తిని కొనుగోలు చేయాలనీ, మార్కెట్ లో ఉన్న పత్తిని పరిశీలించి అధికారులతో మరియు ఆర్తిదారులతో మాట్లాడి తొందరగా రైతుల పత్తిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అలాగే రైతులకు సరైన పంటలు పండించేలా అవగాహన చేయాలని సంబంధిత అధికారులను తెలియజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై ఉక్కుపాదం మోపుతున్న నరేంద్రమోడి, అమీత్ షా

- కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే స్వామినాథన్ కమిటీ పై మొట్టమొదటి సంతకం
- రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
- ఖరీఫ్ సీజన్ నుంచి రైతు భరోసా క్రింద ఏకరానికి 7500
- కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి



పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ న్యాయ్ యాత్రలో భాగంగా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్వామినాథన్ కమిటీ సిఫారసుపై మొట్టమొదటి సంతకం చేస్తామని రాహుల్ గాంధీ తెల్పడం రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించు కుందని మెదక్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి ప్రభుత్వం రైతులపై కన్నెర చేయడమే కాకుండా రైతులను చిత్రహింసలు పెడుతూ, రైతుల ఉసురుపోసుకుంటున్న నరేంద్రమోడి, అమిత్ షా లు గంగలో కొట్టుకుపోతారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పదేండ్లుగా రైతులకు కనీసం మద్ధతు ధరను ప్రకటించడమే కాకుండా 2014 సంవత్సరం నుండి మద్ధతు ధర 2203 లు చెల్లించడంతో రైతులు 800 రూపాయలు ప్రతి సీజన్ కు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం చిన్నసన్నకార రైతులను పట్టించుకోవడం విఫలం అయ్యారని ఆయన విమర్శించారు. అలాగై ఆనాటి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్, బిజేపి పార్టీతో రహస్య ఒప్పందాలు చేసుకోని రైతులను నట్టేట ముంచిన ఘనత ఆనాటి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కు దక్కిందని ఆయన ఎద్దేవ చేశారు. ప్రతి క్వింటాలుకు కాంగ్రెస్ పార్టీ 500 రూపాయలు బోనస్ ఇచ్చేందుకు చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పామని ఆయన గుర్తు చేశారు. కనీస మద్ధతు ధరకు చట్టభద్రత కల్పించాలని హర్యాన రైతులపై దాదాపు 200 కిమీ. ల లోపు అడ్డుగా గోడలు కట్టడం, రైతుల మీదికి టియర్ గ్యాస్ ప్రయోగించడం, బాష్పవాయును విసరడం, రైతులపై బిజేపి ప్రభుత్వం కన్నెర చేసి రైతులను పొట్టన పెట్టుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించినట్టు మల్లిఖార్జున ఖర్గే ఆధ్వర్యంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే స్వామినాథన్ కమిటీ పై మొట్టమొదటి సంతకం చేస్తామని చెప్పడం సంతోషకరం అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మిఠాయిలు తినిపించుకోని సంబురాలు చేసుకున్నారు. అలాగే రైతులపై జరిపిన దాడులకు నిరసనగా కార్మిక సమ్మె గ్రామీణ బంద్ లో కిసాన్ సెల్ పాల్గొంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎంపిపి చందనా ప్రశాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మెదక్ మండల అధ్యక్షులు శంకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్, బొజ్జ పవన్, దాయర రవి, శ్రీనివాస్ చౌదరి, నాగిరెడ్డి, అక్బర్, సూపి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గోన్నారు.

## దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని

# ఆటో ప్రచారం నిర్వహించిన సీఐటీయూ

ప్రజాగొంతుక/హుజురాబాద్




ఈరోజు తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని ఇల్లందకుంట మండలంలోని అన్ని గ్రామాలలో ఆటో ప్రచారం నిర్వహించి ఇంటింటికి కరపత్రం పంపిణీ చేయడం జరిగినది. ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జంభూకం వెంకన్న,మండల ఉపాధ్యక్షులు రేణిగుంట సారయ్య మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం 1996 భవన నిర్మాణ కార్మికుల సమగ్ర కేంద్ర చట్టం రక్షించాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడు రద్దు చేయాలని 19908 శశి యాక్ట్ ప్రకారం నిధులను సమర్థంగా వసూలు చేయాలని తదితర డిమాండ్లతో దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని ఈ సమ్మెలో రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సేస్స్ యాక్ట్ ను 2020లో సవరణ చేయటం వల్ల కార్మిక సంక్షేమ నిధి గండి పడిందిలిభవన నిర్మాణ కార్మికుల కోసం అనేక ప్రభుత్వాలు మోసపూరిత వైఖరిని ప్రదర్శించాయి.బీజేపీ అధికారంలోకి వచ్చాక 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చింది.దీనివల్ల కార్మిక హక్కులు బలహీనం చేశారు.కార్మిక వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గద్దె దించడానికి భవన నిర్మాణ కార్మికుల్లో ఈరోజు మండలం మొత్తం ఆటో ప్రచారం నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించాము ప్రతి ఇంటికి కరపత్రం పంపిణీ చేశామని తెలియజేశారు. రేపు ఇల్లంతా ఇల్లందకుంట మండల కేంద్రంలో జరిగే భారీ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజానికాన్ని కోరారు. కార్యక్రమంలో ఉడుత కనకయ్య, అడెం శ్రీనివాస్,జంభికం నరేష్,చిలుక రవి,గుడ్ల మొగిలి, బొయిని సారయ్య, శ్యామ్ సుందర్, బోగం రజవెరు,గడసిరు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కల్పవృక్ష నారసింహుని సన్నిధిలో నృసింహ యాగం

కోరి కొలిస్తే కొండంత అండగా ఉంటాడు శ్రీనారసింహుడు...
లోకకళ్యాణార్థం నృసింహ యాగం.... డా. కృష్ణ చైతన్య స్వామి.

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం





భద్రాచల పుణ్యక్షేత్రంలో కొలువైయున్న గో గోవింద కల్పవృక్ష నారసింహ సాలగ్రామ సన్నిధి లో శ్రీనృసింహ సేవావాహిని ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు అంగరంగ వైభవంగా జరగనున్న శ్రీలక్ష్మినృసింహ యాగం,ఈరోజు ఉదయం విశ్వక్షేణ పూజతో ప్రారంభమై మధ్యాహ్నం పూర్ణాహుతి తో మొదటి రోజు పూర్తయ్యింది. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాతి పండుగ మరుసటి రోజు నుండి మండల కాలం పాటు నృసింహ దీక్షలు స్వీకరించడం జరుగుతుందని,దీక్ష ముగింపు సమయం లో ఇలా మూడు రోజులు పాటు నియమనిష్టలతో నృసింహ యాగాన్ని ప్రతి రోజు లక్ష గోమయ పిడకలతో, విశేషమైన హోమద్రవ్యాలతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అలానే శనివారం చివరి రోజున మహాపూర్ణహుతి ఉంటుందని తధనంతరం గరుడముడి తో అహోబిలం యాత్ర ఉంటుందని అన్నారు. ఈ కలియుగంలో కోరి కొలిస్తే నీ నట్టింట నడయాడే భగవంతుడు లక్ష్మీనారసింహుడని అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ యాగంలో పాల్గొని భగవంతుని అనుగ్రహప్రాప్తి ని పొందాలని అన్నారు. అలానే ప్రతి సంవత్సరం వందల సంఖ్య లో దీక్షాపరులు దీక్ష తీసుకున్న నాటినుండి కనీసం 32రోజులు పాటు మారుమూల పల్లెల్లో నగర సంకీర్తన తో పాటు బిక్షాటన చేస్తారని ఆ ద్రవ్యాన్ని ఈ మూడు రోజులపాటు భక్తులకు అన్న ప్రసాదం మరియు హోమ ద్రవ్యాల కొరకు ఉపయోగిస్తామని అన్నారు. అలానే ఎక్కడో ఉండి స్వామి దర్శనం కొరకు రాలేని ప్రాంతాలలో సైతం పర్యటన చేసి ప్రతి ఇంట్లో భగవంతుని కరుణాకటాక్షములు ఉండాలనే సంకల్పం తో పల్లె పల్లెనా బిక్షాటన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి,శ్రీధర్ శర్మ, రుత్వికులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సును జెండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



జోగులాంబ గద్వాల 15 ఫిబ్రవరి ( స్కై న్యూస్)

జోగులాంబ గద్వాల జిల్లా నుంచి మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ కళాశాలలో అధ్యాపకులుగా ఎంపికైన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తున్న సందర్భంగా వీరిని హైదరాబాదుకు తీసుక వెళ్లడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక బస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్ జెండా ఊపి ప్రారంభించారు. గురువారం ఉదయం సమీకృత కార్యాలయం ఆవరణలో జిల్లా సంబంధిత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 27 మంది అధ్యాపకుల తో బయలుదేరే బస్సును జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ జిల్లా నుండి మొత్తం 40 మంది అధ్యాపకులుగా ఎంపిక కావడం జరిగిందని వీరికి ఈరోజు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు ఉన్నారని తెలిపారు. మొత్తం 40 మందికి గాను 27 మంది తో కూడిన ప్రత్యేక బస్సు హైదరాబాద్ తీసుకు వెళుతున్నారని అన్నారు. మిగతా అధ్యాపకులు ఇప్పటికే హైదరాబాదులో ఉన్నందువల్ల వారు నేరుగా ఎల్బీ స్టేడియానికి వస్తారని తెలిపారు. జిల్లా నుంచి ఎంపికైన మొత్తం 40 మంది అధ్యాపకులు (పిజిటి) గా వీరు నియామక పత్రాలను అందుకోనున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు శ్వేతా ప్రియదర్శిని, ఎంపీ రమేష్ బాబు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డల అడవుల్లో అడుగు వేసిన (కేఎల్ఆర్ )(టీకేఆర్)

ఎస్టీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
ఇందిరమ్మ పోడుభూములను ఇస్తే కెసిఆర్ కొల్లగొట్టారు
రిజర్వేషన్లను కల్పించింది-విద్యా వైద్యం ఉచితంగా అందించింది గిరిజన సంక్షేమానికి ఆపన హస్తమే

ప్రజా గొంతుక //ప్రతినిధి// మహేశ్వరం //ఫిబ్రవరి15

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలాలలో ఘనంగా 285వ సేవాలాల్ జయంత్సవంలో పాల్గొన్న కిచ్చన్న ఒతీగల మహేశ్వరం నియోజకవర్గంలో జరిగిన సంతు సేవాలాల్ మహారాజు ఉత్సవాలలో ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తీగల కృష్ణారెడ్డి కలిసి పాల్గొన్నారు మహేశ్వరం మండలం ఉప్పుగడ్డ తండాలో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతిలో పాల్గొని ఆ ఆలయ నిర్మాణాలను పరిశీలించారు అనంతరం కాంగ్రెస్ నేతలతో కలిసి కందుకూరు మండల కేంద్రంలో జరిగిన సేవాలాల్ ర్యాలీలో పాల్గొన్నారు కెఎల్ఆర్%ఽ% టికెఆర్ ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమానికి నాడు నేడు పాటుపడింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు సమాచారం ఇస్తున్న ఆడబిడ్డలకు పోడు భూములు ఇచ్చి వ్యవసాయం వైపు మళ్లి పిండె నాటి ఇందిరమ్మ అని గుర్తు చేశారు తండాలు ఏర్పాటు ,విద్యా వైద్యం కల్పించి గిరిజన జాతిలో అవగాహన కల్పించిన ఆరాధ్య దైవం సేవలాల్ కు హైదరాబాద్ నడిబొడ్డున విగ్రహం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు ఆయన స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని సూచించారు పిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

వైభవంగా బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతి వేడుకలు
బంజారా ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రత్యేక సెలవు ప్రకటించడంతో భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం/ప్రజా గొంతుక న్యూస్:

బంజారాల ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని అత్యంత వైభవంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం మరియు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరిగింది. లంబాడీల జీవన విధానం స్థితిగతులు వివాహ విధానం సాంస్కృతి సాంప్రదాయాలు జీవన వైవిధ్యాన్ని సరైన మార్గంలో నడిపించి సుస్థిర జీవనం ఎలా సాగాలో మార్గ నిర్దేశం చేసి జాతిని ముందుండి నడిపించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొని ఆడారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15 సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించడం గురించి వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గన్యా నాయక్ డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు టి టి ఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షులు రాములు నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముఖ్యమోహన్ రాథోడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ చౌహాన్ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ జాటోత్ తదితరులు పాల్గొన్నారు.





## రాజకీయ చాణిక్యుడు పొన్నాల లక్ష్మయ్య

పొన్నాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జంగిటి రాజు



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం :

మాజీమంత్రి ,రాజకీయ చాణిక్యుడు పొన్నాల లక్ష్మయ్య జన్మదినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు జంగిటి రాజు హైదరాబాదులో వారి నివాసంలో కలిసి పూల మొక్కను అందించి , శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ మంత్రిగా ప్రజలకు సేవలు అందించిన రాజకీయ చాణిక్యుడు పొన్నాల లక్ష్మయ్య అని ,వారి హాయంలోనే జనగామ నియోజకవర్గంలో బీడు భూములకు నీరు అందించిన ఘనత పొన్నాల లక్ష్మయ్యది అని కొనియాడారు. వారి నాయకత్వని బలపరుస్తూ రానున్న రోజుల్లో వారికి బిఆర్ఎస్ పార్టీలో ఉన్నత పదవులు రావాలని ఆశిస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి, క్రాంతి, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు



ప్రజా గొంతుక పెద్దపల్లి :

సుల్తానాబాద్ పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన కీ.శే. బిరుదు రాజమల్లు సంతాప సభలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి కీ.శె. రాజమల్లు పెద్దపల్లి నియోజకవర్గానికి చేసిన సేవను గుర్తుచేసుకుంటూ వారి మరణం మనకు తీరని లోటు అని చెప్పుకుంటూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు అన్ని వేళలా అండగా ఉంటానని తెలియజేసి అనంతరం ఒరిగిన బీసీ శిఖరం అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీ.ఎం. డి సజ్జనార్ దంపతులు, మాజీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, బిరుదు అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సబితమ్మకు కెఎల్ఆర్ షాక్

- మీర్పేట్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కాంగ్రెస్ లో చేరిక
- మంకల్ నుంచి హస్తం గుడికి చేరిన గులాబీ నేతలు
- మహేశ్వరం నియోజకవర్గం లో ఖాళీ అవుతున్న టిఆర్ఎస్
- సబితమ్మ అరాచకాలపై యుద్ధం తప్పదు కేఎల్ఆర్, టీకేఆర్



ప్రజా గొంతుక// ప్రతినిధి //మహేశ్వరం// ఫిబ్రవరి 15

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అరాచకాలు,అక్రమాలు,భూ కబ్జాలు,చెరువుల,కుంటలను దోచుకున్న అన్నింటిని లెక్క కట్టి బయటకు తీసుకొస్తామని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పిచ్చన్న గారి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. మీర్పేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పద్మా రెడ్డి కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్లో చేరారు మరియు మంకాల నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాలనపై నిప్పులు జరిగారు కాంగ్రెస్ పార్టీ దళితులకు ఇచ్చిన భూములను లాక్కున్నారు ప్రభుత్వ స్థలాలను చెరువులను కుంటలు తన అనుచరులకు దోచి పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు కేఎల్ఆర్ %ఽ%టీకేఆర్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఆడపడుచులకు కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు త్వరలో గ్యాస్ సిలిండర్ సహా 6 గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో కొత్తగా చేరిన సురేందర్ రెడ్డి సహా సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి తీగల సతీష్,దివ్య రెడ్డి,పద్మ,శిరీష,మాధవరెడ్డి,సాయి కృష్ణ గుప్తా,గౌతమి,భార్గవి ,రజిని,రజిత, సుధారాణి, శ్రీలత ,ప్రవీణ్, శ్రీధర్,సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పెద్దవంగర, ఫిబ్రవరి 15,(ప్రజా గొంతుక )



పెద్దవంగర మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేశబోయిన యాకన్న తల్లి ఐలమ్మ ప్రథమ వర్ధంతి వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి,మాజీ వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, దంతాలపల్లి జనార్ధన్,పార్టీ సీనియర్ నాయకులు చట్టు యాకన్న,ఎర్రగొర్ల రమేష్,వెల్మ బీరన్న,స్వామి చరణ్,బొల్లు అరుణ్ కుమార్,బాలరాజు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి కి రైల్వే స్టేషన్‌కు శంకుస్థాపన

ప్రధాని మోడీ సహకారంతో కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి భక్తులకు రైల్వే సౌకర్యం

ప్రజా గొంతుక //ప్రతినిధి// మహేశ్వరం// ఫిబ్రవరి15



మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కి బేగంపేట ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్

## గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణి



ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం కొలనూరు రైల్వే గేట్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణి చేశారు కాంగ్రెస్ పార్టీ రాజ్య సభ సభ్యులుగా మాందడి అనిలకుమార్ యాదవ్ మరియు రేణుక చైదరి లను శాసనసభ కోట కింద ఎంపిక చేసిన సందర్బంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలకు మరియు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కి అభినందనలు.కృతజ్ఞతలు తలిపారు ఈ కార్యక్రమం లో పెద్దపల్లి వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ , ఏడవెల్లి విజయపాల్ రెడ్డి , మద్దెల గట్టుయాదవ్ ,గాజుల శివశంకర్.గుండేటి శ్రీకాంత్ , తోట్ల ఉదయ్ , గద్దం రాజకుమార్.తుమ్మల సదయ్య ,గుండేటి రాహుల్. శీను.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ పదవి విరమణ

సాల్విడ్ గ్రామానికి మీరు చేసిన సేవలు మరువలేనివి
ఎంపీపీ సత్యహరిచంద్ర,డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి





కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం సాల్విడ్ గ్రామ మాజీ సర్పంచ్ గడుసు బాలయ్య, వార్డు మెంబర్ల పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో మండల ఎంపీపీ సత్యహరిచంద్ర,డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఏకైక వ్యక్తి గడుసు బాలయ్య అని అన్నారు.సాల్విడ్ గ్రామానికి మీరు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంజిలయ్య గౌడ్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,గ్రామ స్పెషల్ అధికారి కరీం,పంచాయతీ కార్యదర్శి రాజు,స్థానిక నాయకులు హనుమంతు,గ్రామ అధ్యక్షులు, మండల నాయకులు, లక్ష్మయ్య, లాలు, హనుమంతు, గ్రామస్తులు,పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో , గృహప్రవేశంలో పాల్గొన్న బి ఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు



ప్రజా గొంతుక గద్వాల టౌన్

జోగులాంబ గద్వాల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి , గద్దం కృష్ణ రెడ్డి . గద్వాల లో అభినయ్ గారి పెళ్లికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కర్నూల్ లో జరిగిన శ్రీ కొత్తపులి వెంకటరెడ్డి గారి కుమార్తె పెళ్లికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అయిజ లో జరిగిన జయరాం గౌడ్ గారి పెళ్లికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. మద్దెలబండ గ్రామంలో శ్రీ కుర్వ వాగుబాయి గోవిందు గారి నూతన గృహప్రవేశమునకు హాజరైనారు.

## అపోహలు, అనుచిత వ్యాఖ్యలను నమ్మొద్దు

-చేవెళ్ల ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి.




ప్రజా గొంతుక// ప్రతినిధి// మహేశ్వరం //ఫిబ్రవరి 15

అసత్య ప్రచారాలు రాజకీయ దురుద్దేశాలతో సామాజిక మాధ్యమంలో వస్తున్న అపోహలు నమ్మొద్దు.. నేను చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుండి మళ్ళీ పోటీ చేస్తా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ప్రతి ఒక్క కార్యకర్త చేవెళ్ల అభివృద్ధి కోసం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న యువ సైన్యంతో త్వరలో ప్రచారానికి సిద్ధం అవుతన్నం... పోటీ గా ఎవ్వరొచ్చిన్న రాజకీయ భూస్థాపితం చెయ్యటానికి సర్వం సిద్ధం... కొందరు అవకాశ వాధులు... గోడమీద పిల్లులవాలే ఇంట్లోక బయటక అని సతమత పడుతూ... కావాలని రాజకీయ దురుద్దేశాలతో వారి కాలం గడుపుతున్నారు... నేడో రేపో మాపో చిత్రం చినిగి బిత్తరపోయే రోజులు దగ్గర పడ్డాయి...

## 18వ వర్ధంతి

మరణం తేది 15-02-2006

రాచమల్ల బాబు



తల్లి తండ్రుల : లక్ష్మమ్మ కిష్టయ్య

భార్య : రాచమల్ల కాంతమ్మ

కొడుకులు. : రాచమల్ల శ్రవణ్ కుమార్ ( కిట్టు )

రాచమల్ల సందీప్ ( మిట్టు )

అన్నలు తమ్ముళ్లు :

రాచమల్ల అర్జునాయ, రాచమల్ల రాములు, రాచమల్ల నర్సింహ, రాచమల్ల దశరథ్,

రాచమల్ల రవి, రాచమల్ల సత్యం, రాచమల్ల పండు, రాచమల్ల శ్రీరామ్

అన్న తముండ్ల పిల్లలు : రాచమల్ల హరి కృష్ణ ( లాట్టు ), రాచమల్ల. చందు, రాచమల్ల సంపత్ ( టిల్లు ), రాచమల్ల చరణ్

కిషన్ గూడ, శంషాబాద్, రంగా రెడ్డి

## వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి

రోడ్డు నిబంధనలు పాటించాలి

సబ్ ఇన్స్పెక్టర్ శ్వేత




తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్

రోడ్డు ప్రయాణం చేసే వాహనదారులు సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని తరిగొప్పుల ఎస్ఐ శ్వేత అన్నారు. మండలంలోని పోలీస్ స్టేషన్ వద్ద గురువారం వాహనాల తనిఖీలు చేపట్టారు. పలు వాహనాల పత్రాలు తనిఖీ చేసి, అనంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్‌ను, కార్లు వంటి వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించి రోడ్డు పై ప్రయాణం చేయాలన్నారు. వాహనాలను నిర్ణీత వేగంలో నడపాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని అన్నారు. నిబంధనలను పాటించకపోతే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మార్కెట్ యాడ్ లో రైతులకు మధ్యాహ్నం భోజనం

ఔటాన్ ప్రకారం ధర చెల్లించాలి

రైతులకు న్యాయం చేస్తాము : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట

వేరుశనగ పంట విక్రయించడానికి వచ్చిన రైతులకు మార్కెట్ యార్డ్ ఆవరణలో భోజనం ఏర్పాటు చేస్తామని, రైతులందరికీ గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం సాయంత్రం మార్కెట్ యార్డ్ లో సందర్శించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఒకే సమయంలో పెద్ద సంఖ్యలో రావడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతుల అభిప్రాయం మేరకు ఔటాన్ తీసిన తర్వాత గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. 15 రోజుల లోపు రైతులకు డబ్బులు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఒక క్వింటాలు పలుకు రూ .15000 కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తే గిట్టుబాటు ధర కల్పించకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు. కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు గార్లపాటి శ్రీనివాస్, సునీత రెడ్డి,గౌరీ శంకర్,మాజీ ఎంపీపీ రామనాథం,కాశన్న యాదవ్,రాజేందర్,కుందా మల్లికార్జున్,రాజ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రేసులో బీసీ నేత

-బీసీలకు ఖమ్మం సీటు కేటాయించే అవకాశం

-పరిశీలనలో మేళం శ్రీనివాస్ యాదవ్ పేరు

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని,బీసీలకు అన్యాయం జరుగుతుందని,రాబోయో పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం ఎంపి స్థానం బీసీ కి చెందిన సీనీయర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పార్టీ వీర విధేయుడు మేళం శ్రీనివాస్ యాదవ్ టిక్కెట్ ఆశిస్తున్నారు.గత శాసన సభ ఎన్నికల్లో జిల్లాలో ఉన్న జనరల్ స్థానాల నుండి అప్పటి రాజకీయాల పరిస్థితులు వల్ల బీసీలకు ఒక్క టికెట్ కుడా ఇవ్వలేదు.ఖమ్మం జిల్లా ఆడబిడ్డ రేణుక చౌదరి కి రాజ్యసభ ఎంపి సీటు కేటాయించిన సందర్భంలో ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని యాదవ సామాజిక వర్గానికి కేటాయించే అవకాశం ఉంది.అధిష్టానం సైతం బీసీ వర్గంలో రెండు పేర్లు పరిశీలించింది.అ రెండు పేర్లలో మేళం శ్రీనివాస్ యాదవ్ ఉన్నట్లు సమాచారం. మేళం శ్రీనివాస్ యాదవ్ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఎన్ ఏస్ యూఐ యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా జిల్లా గ్రంథాలయ కమిటీ సభ్యునిగా ఖమ్మం పార్లమెంటరీ టాస్కోఫోర్స్ మెంబర్ గా పనిచేశారు. ఉన్నత విధ్యా వంతుడు గా వివాధ రహితుడు గా మంచి పేరు ఉంది.మొదటి నుండి సాంప్రదాయ కాంగ్రెస్ కుటుంబం నుండి వచ్చిన మేలం శ్రీనివాస్ యాదవ్ కి సీటు దక్కే అవకాశం ఉంది.గతంలో మధిర నియోజవర్గంలో ప్రస్తుత డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క కి సన్నిహితునిగా ఖమ్మం పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రేణుకా చౌదరి కి అత్యంత దగ్గరగా ఉంటూ రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడైన సందర్భంలో జిల్లాలో ముందుకు నడుస్తున్న నాయకునిగా మేలం శ్రీనివాస్ యాదవ్ ముందున్నారు.అన్న ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతో మంది పేదలకు నిస్సహాయులకు సహాయ సహకారాలు అందిస్తూ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని గుర్తింపును పొందిన శ్రీనివాస్ యాదవ్ కి ఖమ్మం ఎంపి టిక్కెట్ కేటాయిస్తే బీసీలకు న్యాయం జరుగుతుంది.గెలుపు సైతం ఈజీగా సాధ్యమవుతుంది. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి న్యాయం జరుగుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.బీసీ లకి కేటాయిస్తే ఖచ్చితంగా మేలం శ్రీనివాస్ యాదవ్ కే దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.





# కలసి పోరాడుదాం-కార్మిక హక్కులను కాపాడుదాం

సంఘటిత అసంఘటిత కార్మికులారా కదలిరండి




ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 14 /భద్రాద్రి కొత్తగూడెం

కొత్తగూడెంలోని శేషగిరి భవన్ నందు ఏర్పాటుచేసిన అకిలపక్ష కార్మిక సంఘాల సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాశీ ప్రసాద్ మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత కార్మికులపై ఉక్కు పాదం మోపిన మోడీ ప్రభుత్వంను గద్దె దింపాలి అన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో పాల్గొన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికులపై అనేక రకాల కేసులను మోపిందని అన్నారు. చిన్న చిన్న పట్టణాల్లో గ్రామాల్లో కార్పొరేట్ వ్యాపారాల వల్ల చిన్న ,సన్న, వ్యాపారస్తులు ఎంతో నష్టపోతున్నారు అన్నారు.నల్లచట్టాలను తీసుకువచ్చి రైతుల ఆర్థిక వ్యవస్థపై భారం మోపిందని చెప్పారు. లౌకిక వాదం గల భారతదేశంలో కుల ,మత మధ్య విధ్వంశాలు సృష్టిస్తుందని అన్నారు. ఈ నిరంకుశ పాలనకు ఇకనైనా చరమగీతం పాడాలని ఆయన కోరారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల పట్ల నిరంకుశ ధోరణి వహిస్తూ వారికి ప్రభుత్వం ద్వారా అందవలసిన ఫలాలను సైతం సరైన సమయంలో అందజేయక ఇబ్బందులకు గురి చేస్తుందని చెప్పారు. 16న తలపెట్టిన బందును జయప్రదం చేసి కార్మిక వర్గాల శక్తి సామర్థ్యాలను కేంద్ర ప్రభుత్వానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే దేశ రాజధాని లో రోడ్ల దిగ్బంధన లాంటి చర్యలతో కార్మికుల ఉద్యమాలను అణగదొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కార్మిక వర్గానికి ద్రోహం చేసే ఈ ప్రభుత్వాన్ని ఇప్పి కొట్టాలని చెప్పారు. ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని కోరారు. దళిత గిరిజన మైనారిటీ మహిళలపై దాడులను ప్రజలందరికీ గృహవసతి కల్పిస్తూ ప్రభుత్వ స్థలాల్లో ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి పట్టాలివ్వాలని కోరారు. దేశంలోని నిరుపేద వర్గానికి సరైన పౌష్టికాహారం అందక అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. శాస్త్రీయంగా నిర్ణయించిన కనీసం మద్దతు ధరలకంటే తక్కువకు అమ్మడం వల్ల ప్రతి సంవత్సరం రైతులకు నాలుగు లక్షల కోట్లు నష్టం వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏటిసి జిల్లా కార్యదర్శి గిద్దాడ నగేష్, జలాల్ పాషా,నాయకులు ,వీరన్న , రమేష్, నాగభూషణం, గోడ రమేష్, మల్లికార్జునరావు, వీరాస్వామి, విశ్వనాథం, విజయలక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు ఏ జె రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జగదాంబ దేవాలయంలో ఘనంగా పూజలు

మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి



ప్రజా గొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// ఫిబ్రవరి 15

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం ఉప్పుగడ్డ తండాలో సేవలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బోగు బండారు పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి.

## కోరుట్ల నూతన మున్సిపల్ కమిషనర్ కు ఘన సన్మానం



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

గురువారం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతిని వెంకటేష్ రూపేష్ , రంజిత్ , దేవానందం, తెలంగాణ శక్తి రిపోర్టర్ కొండ్లెపు సాయి కృష్ణ , మీడియా టుడే ఆర్సీ రిపోర్టర్ జవ్వాజి గంగాధర్ , సూర్య రిపోర్టర్ నామాల రాకేష్ లు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో మొదటి పోస్టింగ్ జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించి , మరల కోరుట్ల మున్సిపల్ కార్యాలయంనకు కమిషనర్ గా రావడం చాలా ఆనందంగా వుంది అని సంతోషం వ్యక్తం చేశారు.అలాగే ప్రజలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తాని తెలిపారు .

## రామగుండం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరణ

రామగుండం కమిషనర్ ఎం. శ్రీనివాసులు ఐపిఎస్.



ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎం. శ్రీనివాసులు ఐపీఎస్., (డిఐజి)ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ సుదీర్ కేకన్ ఐపిఎస్.,గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్, మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నర్సింహులు,ఏసీపీ వెంకటేశ్వర్లు సిఐలు, ఎస్ఐలు మర్యాదపూర్వకంగా సీపీ ని కలసి మొక్కలను అందజేశారు.ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ, ఏసీపీ లతో సమీక్ష నిర్వహించి రామగుండం పోలీస్ కమిషనరేట్ భౌగోళిక పరిస్థితులు ఏ తరహా నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## బిచ్కుంద లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించిన లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భార్గవ సుధీర్



(ప్రజా గొంతుక న్యూస్ జుక్కల్ ఫిబ్రవరి 15)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని ఫిబ్రవరి 15వ తేదీన బిచ్కుంద లో కామారెడ్డి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భార్గవ సుధీర్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ అర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలని, ఆర్థిక వ్యవహారాలు రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన ఆర్థిక సంస్థల ద్వారా చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంస్థలలో ఆర్థిక మోసాలు జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మెన్ ద్వారా పరిష్కారం పొందవచ్చు అన్నారు. బ్యాంకులో అందించే సేవింగ్ పథకాలను, రుణ పథకాలను, బీమా పథకాలను, సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు ఆర్థిక అక్షరాష్ట కేంద్రాలు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు కెనరా బ్యాంకు ఇదివరకే జిల్లాలో 3 ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను స్పాన్సర్ చేసిందని ప్రస్తుతం మరో మూడు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను స్పాన్సర్ చేశామన్నారు. రిజర్వ్ బ్యాంక్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ మరియు కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను వివిధ మండలాల్లో స్థాపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ కెనర బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, డిసిసిబి మేనేజర్ మొహమ్మద్ అలి పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొని, ఆర్థిక అక్షరాస్య కేంద్ర ప్రారంభోత్సవానికి విచ్చేసినటువంటి అందరికీ కూడా సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు, మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి అశోక్ కుమార్,ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్లాస్టిక్ ఫ్రీ జాతర గా నిర్వహించాలి

పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు : పారిశుద్ధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అనసూయ సీతక్క, పంచాయతి రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్.

గురువారం మేడారంలోని హరిత హెూటల్ సమావేశం మందిరంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యం లో పారిశుద్ధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క, పంచాయతి రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో భక్తుల తాకిడి రోజురోజుకి పెరుగుతుంది కాబట్టి, అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు.భక్తులకు ముఖ్యంగా నిరంతరం త్రాగు నీరు అందిచలని అన్నారు. జాతర లో జాతర ముగిసిన అనంతరం కూడా ముమ్మరంగా పారిశుధ్య పనులు కొనసాగించాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన పంచాయతీరాజ్ కమిషనర్ మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వర్తించే అధికారులు చిత్త శుద్ధి తో సమన్వయంతో సేవలు అందించాలని జాతరలో ముఖ్యంగా గద్దెల ప్రాంగణంలో బెల్లం కొబ్బరికాయలు శుభ్రం చేయాలని అలాగే జంపన్న వాగు సమీపం లో భక్తుల తలనీలాలు కూడా శుభ్రం చేయాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది మిషనరీ యంత్రాల ద్వారా నిరంతరం విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి జాతర విధులుకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా 19 తేదీన సంబంధిత జోనల్ అధికారులకు రిపోర్ట్ చేయాలి అని అన్నారు.జాతర లో పారిశుధ్య పనులు చేయడం కోసం 10 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్స్ గా విభజించడం జరిగింది అని, డి పి ఓ, డి ఎల్ పి ఓ ల ఆధ్వర్యం లో పారిశుధ్య పనులు జరుగుతాయని ఫీల్డ్ లో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ అధికారులకు కేటాయించిన జోన్ లలో విధులు నిర్వహించాలని ప్రతి జోన్ కు ఎం పి ఓ స్థాయి అధికారి నీ కేటాయించడం జరిగింది అని జాతర సమయంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరిష్ , డి పి ఓ లు , డి ఎల్ పి ఓ, వివిధ జిల్లాల జోనల్ అధికారు లు పాల్గొన్నారు.



# జెడ్పీహెచ్ఎస్ లను సందర్శించిన మండల నోడల్ అధికారి

మనోహరాబాద్ 15ఫిబ్రవరి(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మండల నోడల్ అధికారి, పరిశీలన అధికారి వెంకటస్వామి సందర్శించారు. మండలంలోని మనోహరాబాద్, రంగాయపల్లి, రామాయపల్లి ఉన్నత పాఠశాలలను గురువారం వారు సందర్శించి విద్యార్థులకు కేటాయించిన నిర్మాణాత్మక మూల్యాంకనం, మార్కుల నోట్ బుక్ లను పరిశీలించారు.అనంతరం 10వ తరగతి విద్యార్థులకు రానున్న వార్షిక పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతి గదిలో కల్పించిన అభ్యసన కృత్యాలలో పిల్లలు



పాల్గొంటున్నప్పుడు,బోధన జరుగుతున్నప్పుడు విద్యార్థి ఏ విధంగా నేర్చుకుంటున్నాడో పరిశీలించి నమోదు చేయడం ద్వారా పిల్లల అభ్యసనాన్ని మెరుగుపరచడానికి నిర్మాణాత్మక మూల్యాంకనం ఎంతో దోహదపడుతుందని వారన్నారు. ఉపాధ్యాయుడు పిల్లల ప్రగతిని నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన సందర్భంలో ఉపాధ్యాయుడు పిల్లలకు సహాయకారిగా నిలిచి,వారిని ముందుకు నడిపించాలన్నారు. కేవలం మార్కులు,గ్రేడుల రూపంలో కాకుండా పిల్లలకు వారి సామర్థ్యాల సాధన స్థితిగతులను వివరణాత్మకంగా తెలిపి వారికి సరైన సూచనలు సలహాలు ఇచ్చి ప్రోత్సహించాలని వారు తెలిపారు. కార్యక్రమం లో మురళి మనోహర్,వెంకటేశ్వర్లు,తదితర ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న శ్రీ దుద్దిళ్ల శ్రీను బాబు



ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలములోని సాయిరాం గార్డెన్స్ లో ఆదివారంపేట గ్రామానికి చెందిన చింతల రేవతి కిషన్ రెడ్డి మనువరలు మొదటి జన్మదిన వేడుకల్లో మరియు రామయ్యపల్లి గ్రామములో దుబ్బ హరణ్య (ఉమ)- రాకేష్ వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎదుగుదల చూసి ఓర్వలేక దాడులు బీజేపీ దోమ మండల అధ్యక్షుడు రాంరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



ఎదుగుదల చూసి ఓర్వలేకనే మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిపై దాడులు చేయాలని చూస్తున్నారని బీజేపీ దోమ మండల అధ్యక్షుడు శేరి.రాంరెడ్డి అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనుచరు బుధవారం రోజు మీర్జాగూడ దగ్గర విచక్షణ కోల్పోయి కొండ వాహనంపై దాడి చేయడం సిగ్గు చేటు అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదన్నారు. ఇందుకు తగిన ప్రతి మూల్యం త్వరలోనే చెల్లించుకోవడం తప్పదన్నారు. బీజేపీ అందరి మేలు కోరే పార్టీ అని అలాంటి పార్టీ నాయకుల జోలికి వస్తే ప్రజలే తగిన విధంగా గుణపాఠం చెబుతారన్నారు.

## పాపన్నపేట టి వై జె ఎఫ్ నూతన జర్నలిస్టుల కార్యవర్గం ఎన్నిక



పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్



టి వై జె ఎఫ్ పాపన్నపేట మండల యూనియన్ నూతనంగా గంగమ్మ ఆలయం వద్ద ఎన్నుకోవడం జరిగింది టీ వై జె ఎం రాష్ట్ర అధ్యక్షులు తనువుల జితేందర్రావు రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మెదక్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ చారి ఆదేశాల మేరకు పాపన్నపేట మండల నూతన యూనియన్ ఏర్పాటు చేయడం జరిగింది పాపన్నపేట మండల అధ్యక్షుడిగా మల్లొడ్డి కృష్ణ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్ జనరల్ సెక్రెటరీ గజేంద్రుల నర్సింలు ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ చారి కోశాధికారి భాస్కర్ చారి సభ్యులు దయానంద్ దుర్గేష్ గౌడ్ వెంకటేశం సుధాకర్ సంగమేశ్వర్ నర్సా గౌడ్ అనంతరం పాపన్నపేట మండల అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ నామీద నమ్మకంతో రెండోసారి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా యూనియన్ ని మండలంలో బలోపేతనికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలపడం జరిగింది.

## భద్రాచలం నూతన సిఐ కి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ ఫోరం



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి జిల్లా భద్రాచలం సిఐ గా బాధ్యతలు స్వీకరించిన రాయల వెంకటేశ్వర్ల ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ ఫోరమ్ ఆఫ్ భద్రాద్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొడ్డు ఆనంద్ , సెక్రెటరీ జోసఫ్ , ట్రెజరీ అనిల్ ,ప్రెస్ క్లబ్ పిఆర్ఓ మదార్ , రామకృష్ణ , వాసు , రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ లో రథసప్తమి వేడుకలు

ప్రజా గొంతుక గద్వాల టౌన్



అలంపూర్ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి వారి సముదాయం లోని శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఆలయంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి పురేంధర్ కుమార్ తెలిపారు . ఉదయం పట్టణ పురవీధుల మీదు గా సూర్యప్రభ వాహనంపై రథోత్సవం సాయంత్రం దర్బార్ సేవలు ఉంటాయని తెలిపారు.

## బంజారాల ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్

కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ ప్రధాన చౌరస్తా నుంచి విజయ్ చంద్ర ఫంక్షన్ హాల్ వరకు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకల ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం సేవాలాల్ పూజా కార్యక్రమంలో పాల్గొని,వేదికను ఉద్దేశించి ప్రసంగించినారు.గిరిజన బిడ్డల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.వారి అశీస్సులతో... గిరిజన బిడ్డలు అభివృద్ధిలో మరింత పురోగమించాలని ఆకాంక్షిస్తూ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యమ్మ,జిల్లా అధ్యక్షులు శివరాం నాయక్,జానకిరామ్,విట్టల్ నాయక్,గోవింద్ నాయక్,గోపాల్ నాయక్, గిరిజన బంజారా ప్రజా సంఘాల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,విద్యార్థులు మరియు ఉమ్మడి కుల్కచర్ల మండలం ప్రజలు పాల్గొన్నారు.

## నేడే రథసప్తమి సూర్య జయంతి

ప్రజా గొంతుక గద్వాల టౌన్



మాఘ మాసంలోని శుక్లపక్షంలోని ఏడవ రోజున సప్తమి తిథిని రత సప్తమిగా జరుపుకుంటారు. రథసప్తమి నాడు సూర్య భగవానుడు తన రథాన్ని అధిరోహించి మొత్తం ప్రపంచానికి వెలుగులు అందించడం మొదలు పెట్టాడు అని చెబుతారు. కనుక దీనిని రథసప్తమి గా సూర్య జయంతిగా అని కూడా అంటారు. ఈ సంవత్సరం రథసప్తమి ఫిబ్రవరి 16వ తేదీన వచ్చింది. రథసప్తమి సూర్య భగవానుడు తన శక్తివంతమైన కిరణాలతో ప్రపంచవ్యాప్తంగా తన కరుణ కటాక్ష వీక్షణాలు ప్రసరింప చేస్తాడని చాలామంది బాగా నమ్ముతారు. సూర్యుడు దయ ఉంటేనే ఆరోగ్యంగా జీవించగలుగుతాం. ఇక అటువంటి సూర్య జయంతి నాడు అత్యంత భక్తి శ్రద్ధలతో సూర్యుడిని పూజిస్తే గత జన్మలో చేసిన పాపాలు అన్ని తొలగిపోతాయని, వ్యాధులు, బాధల నుండి విముక్తి లభిస్తుందని చెబుతున్నారు. రథసప్తమి నాడు నది స్నానానికి విశేషమైన ప్రాధాన్యత ఉంటుంది. ఈ రోజున పవిత్ర నదులలో స్నానం చేయడం వల్ల వ్యాధులనుంచి ఉపశమనం లభిస్తుందని, ఆరోగ్యంగా ఉంటారని ఒక నమ్మకం. ఈ నమ్మకం కారణంగానే రథసప్తమిని ఆరోగ్య సప్తమి అని కూడా అంటారు. నది స్నానం చేయుటకు వీలులేని వారు గంగాజలాన్ని స్నానం చేసే నీటిలో కలుపుకొని స్నానం చేసిన ఫలితం ఉంటుందని అంటారు. రథసప్తమి నాడు సూర్య భగవానుని పూజించవలసిన విధానం విషయానికి వస్తే రథసప్తమి రోజున సూర్యోదయం సమయంలో స్నానం ఆచరించి సూర్యుడికి అభిముఖంగా నిలబడి అర్ఘ్యం సమర్పించి నమస్కరిస్తారు. అనంతరం నెయ్యి దీపం వెలిగించి ఎర్రటి పువ్వులను సమర్పించి పూజలు చేస్తారు. ఈ విధంగా సూర్యుడిని ఆరాధించడం వలన విశేషమైన ఫలితాలు ఉంటాయి అనే నమ్మకం. ఇంట్లో సూర్య యంత్రాన్ని పూజించేవారు నీటిలో ఎర్రచందనాన్ని, బెల్లం, ఎర్రటి పువ్వులను వేసి సూర్యుడికి సమర్పిస్తే ఆదిత్య హృదయం చదివితే అన్ని విషయాలలోనూ విజయం లభిస్తుందని చెబుతున్నారు.

## ములుగు గట్టమ్మ తల్లిని దర్శించుకున్న తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెక్రటరీ అశోక్ కుమార్

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి:కె అనిల్ కుమార్.



ములుగు : గురువారం తెలంగాణ స్టేట్ ఎలక్షన్ సెక్రటరీ అశోక్ కుమార్ గట్టమ తల్లిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) వేణు గోపాల్, ఎలక్షన్ సెక్రటరీ కి స్వాగతం పలికారు. అనంతరం గట్టమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించు కుంటారు.

## 285వ శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

కొత్తపల్లి తాండ గిరిజన నాయకులు

మండల కేంద్రంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు



ప్రజాగొంతుక, చౌడాపూర్:

చౌడాపూర్ మండల కేంద్రంలో కొత్తపల్లి తండా వాసులు 285వ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా అంగరంగ వైభవంగా ఆటపాటలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ 1739లో ఫిబ్రవరి 15న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అనంతపూర్ జిల్లాలో గుత్తి బళ్ళారి లో జన్మించారు.అక్కడి నుండి సంచరిస్తూ ప్రతి గిరిజన తండాల్లో తిరుగుతూ గిరిజనులను భక్తి మార్గంలో నడిపే విధంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారు అని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా చిన్న పెద్దలు తేడా లేకుండా ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దలు,ఉద్యోగులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేత



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ రూరల్:

మండలంలోని చౌడారం జెడ్.పి.ఎస్.ఎస్ పాఠశాలలో గురువారం సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు యాసారపు కరుణాకర్,గ్రామ పంచాయతీ సెక్రెటరీ కన్నా రాజు గౌడ్,చెరుకూరి సంపత్ యాదవ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ జనగామ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



జనగామ డి.ఐ.ఈ.ఓ ఆఫీస్ నందు జు బైరి శ్రీనివాస్ మరియు ప్రిన్సిపల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయరాజు చేతుల మీదుగా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్(టి.జి.ఎల్.ఏ-711) జనగామ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా డి.ఐ.ఈ ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని సూచిస్తూ పరీక్షలు సమీపిస్తున్న సమయంలో అధ్యాపకులు మరింత ప్రత్యేక దృష్టి సారించి ఇంటర్మీడియట్ లో మంచి ఫలితాలను తీసుకురావాలని అధ్యాపకులంతా సమిష్టి కృషితో విద్యార్థులందరూ ఉన్నత స్థానాలలో ఉండేటట్లుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అలాగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేందుకై కృషి చేయాలని అన్నారు.ప్రభుత్వ కళాశాలలో మరిన్ని అడ్మిషన్లు పెంచాలని సూచించారు.అదేవిధంగా జిల్లా అధ్యక్షులు మాలి అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యలపై అధికారుల ద్వారా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అధ్యాపకులకు మరియు డి ఐ ఓ ఆఫీస్ అధికారులకు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలి అశోక్,వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మాద శెట్టీ వరూధిని,ప్రధాన కార్యదర్శి కె.రాజేష్,కోశాధికారి ఎస్.జీవనజ్యోతి, ఉపాధ్యక్షులు డాక్టర్ బి.జాంబ,మహిళా కార్యదర్శి సంతోషిని,సునీత,శ్వేత,రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు బానోతు రామకోటి నాయక్ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ పార్క్ దగ్గర శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా భోగ్ బండారు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ బంజారాల జీవితాల్లో వెలుగులు నింపి,మనిషిగా పుట్టి మహర్షిగా మారి,నేడు అదే జాతి జనుల ద్వారా దైవత్వాన్ని పొంది పూజింపబడుతున్న ఆదర్శ మూర్తి,బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు.అదేవిధంగా జనగామ జిల్లాలో గిరిజన భవన్ ఏర్పాటు చేయాలని,ఐ.టి.డి.ఏ ఆఫీసు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్,ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరాయ ఎల్లయ్య,తిరుపతి మధు,కీర్తి నర్సయ్య,పట్టణ అధ్యక్షుడు పవన్ శర్మ ,మరియు గిరిజన వేషాధారణతో కూడిన లంబాడ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బోగ్ భండారో కార్యక్రమం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

లంబాడి గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి సందర్భంగా గురువారం బోగ్ భండారో కార్యక్రమంను జనగామ పట్టణ 2వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వాంకుడోతు అనిత ఇంటి వద్ద ఉదయం 8 గంటలకు జయంతి కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు అనిత వాంకుడోత్ మాట్లాడుతూ "బాల బ్రహ్మచారి సేవాలాల్ గారు"గిరిజన జాతి కి దిశ నిర్దేశం చేసి,ఆచార వ్యవహారాలను,సంస్కృతి-సాంప్రదాయ లను కాపాడాలని అహింస మార్గంలో నడవాలని,ప్రపంచ శాంతి కై పాటుపడాలని,జాతి మొత్తం ను జాగృతం చేసిన మహాపురుషుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి జెడ్పీసీఈఓ వసంత, ఎ.డి.ఎభీనా,ఉత్సవ కమిటీ నాయకులు వాసు నాయక్, మిట్యు,కాలురాం,రాజేందర్,నరేష్, చందు,భిక్కు,నాగేందర్, హరిలాల్,మాల్యు,కిషన్,దసురు, లచ్చిరామ్,మహేందర్, లాల్మ, వెంకన్న, భీమా, రఘు,దేవ,కృష్ణ,సీతారాం నాయకులు,ఉద్యోగులు పాల్గొని "సేవాలాల్ మహారాజ్ వారి ఆశీర్వాదం" తీసుకున్నారు.

# ఘనంగా మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలు పురస్కరించుకొని గురువారం పొన్నాల యువసేన ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్,నీల రామ్ మనోహర్,నీల యాదగిరి,మల్లిగారి రాజు,ఎండీ అన్వర్,ఎండీ మాజీద్,గుర్రం నాగరాజు, గురువయ్య గౌడ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,నాగమళ్ళ శ్రీనివాస్, దేవరాయ నాగరాజు,ఉడుగుల నర్సింహులు,పానుగంటి ప్రవీణ్, కొన్నే మహేందర్ రెడ్డి, సలెంద్ర శ్రీనివాస్,పరశు రాములు,శ్రీనివాస్ రెడ్డి,బిర్రు నరసింహులు,నరేష్ గౌడ్, మూడ శ్రీనివాస్,యాట క్రాంతి కుమార్,సౌడ మహేష్, ఊళ్లేంగుల సందీప్,బాల్నే నరేష్,ఎండీ ఫయాజ్,సుల్తాన్ గోవింద్ రెడ్డి,రఘు ఠాకూర్,రాజ్ కుమార్ కొలనుపక్ శివరాజ్ ఎండీ అజామ్ ఎండీ అలిమోద్దిన్ పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ఆర్థిక సహాయం అందించిన పొన్నాల

ప్రైవేట్ ఉద్యోగం ను పొంది హైదరాబాద్ లో ఉండేందుకు నివాస వసతి లేక ప్రైవేట్ ఉద్యోగం లో చేరలేని పరిస్థితి లో ఉన్న ఓ దివ్యాంగుడికి మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య చేయూతనిచ్చారు.ఉన్నత చదువులు చదివి..రెండు సార్లు గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణుడైన పాలకుర్తి కి చెందిన ఏనుగు తల నాగరాజు హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ కంపెనీ లో చేరేందుకు నెలరోజుల వసతి గృహ చార్జీల కోసం ఇబ్బంది పడుతున్న విషయం తెల్సుకున్న పొన్నాల లక్ష్మయ్య రూ.6 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. గురువారం పొన్నాల పుట్టిన రోజు సందర్భంగా పొన్నాల యువసేన నాయకులు ధర్మ పురి శ్రీనివాస్,ఎండీ మాజీద్,సౌడ మహేష్,గోవింద్ రెడ్డి,కొలను పాక శివరాజ్,ఫయాజ్,రాజేష్ లు నాగరాజుకు ఈ సహాయాన్ని అందించడం జరిగింది.





# మేడారం జాతరకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

మంత్రివర్యులు సీతక్క

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు : మేడారం ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణస్వీకార కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. ఈ రోజు మేడారం లో నూతనంగా ఏర్పాటైన మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడారం జాతర కు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని గత నెలరోజులుగా భక్తులు లక్షలాదిగా తల్లులను దర్శించుకోవడానికి వస్తున్నారని జాతర సమీపిస్తున్న నేపథ్యంలో మా అధికారులు అన్ని విధాలుగా సిద్దంగా ఉన్నారని, నూతన కమిటీ చైర్మన్ , డైరెక్టర్లు అందరినీ సమన్వయము చేసుకొని జాతర విజయవంతం చేయాలి అని, చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అర్రెం లచ్చు పటేల్ తో పాటు డైరెక్టర్ లకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావు తో పాటు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ ,మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరాజుపల్లిలో బెల్టుషాపుల నిషేధం

హర్షం వ్యక్తం చేసిన మహిళలు

ప్రజా గొంతుక న్యూస్/దేవరుప్పుల:

మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో బెల్టు షాపులను నిషేధిస్తున్నట్లుగా గురువారం నిర్వహించిన గ్రామ సభలో తీర్మానించారు.బెల్టుషాపు నిర్వాహకుల వద్ద ఉన్న మద్యం స్టాక్ ను అమ్ముకోడానికి ఫిబ్రవరి 24వ తారీఖు వరకు గడువు ఇచ్చి ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఖచ్చితంగా గ్రామంలో బెల్టు షాపులను మూసివేయాలని మహిళలు,యువకులు తీర్మానం చేశారు.మద్యపానం,గంజాయి, పొగాకు,ఇతర మత్తు పదార్థాల ద్వారా కలిగే హానికరమయిన విషయాల పట్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో సింగరాజుపల్లి గ్రామ ప్రజలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఉస్మానియా యూనివర్సిటీ జాక్ నాయకుడు ఇప్ప పృథ్వీ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ నాయకులు కొండ మల్లారెడ్డి,నల్ల యాదగిరి,తాళ్లపెల్లి వేణు మాట్లాడుతూ మద్యపానం అనేక కుటుంబాలను చెల్లాచెదురు చేసిందని,అనేక మంది మహిళలు వారి భర్తలను కోల్పోయి వితంతువులుగా మారడానికి, కుటుంబ సభ్యులను కోల్పోవడానికి కారణం అయిందని అన్నారు.మద్యానికి బానిసలుగా మారిన పురుషులు ఇంట్లో ఆడవారి పట్ల క్రూరంగా ప్రవర్తిస్తున్నారని,సమాజంలో నేరస్తులుగా మారుతున్నారని వారు అభిప్రాయపడ్డారు.హెల్త్ ఇంచార్జి దేవేంద్ర,జెస్సిక, ప్రధానోపాధ్యాయురాలు కళావతి మాట్లాడుతూ అనేక వ్యాధులకు మద్యపానం కారణం అని, కుటుంభాలు ఆర్థికంగా చితికి పోడానికి, ఆత్మహత్యలకు పాల్పడడానికి మద్యపానం ప్రధాన కారణం అన్నారు.యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి తమ జీవితాన్ని కోల్పోతున్నారని, బెల్టుషాపుల నిషేధం ద్వారానే మద్యం నియంత్రణ సాధ్యపడు తుందని అభిప్రాయపడ్డారు. గ్రామ కార్యదర్శి సంపత్ అధ్యక్షతన వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ అతిధిగా హాజరయ్యాడు.పోలీసు,ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు బెల్టు షాపుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.ఈ నిర్ణయం పట్ల గ్రామ ప్రజలు ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాపాక యాదమ్మ,నల్ల శాంతమ్మ ,రాపాక సోమనర్సమ్మ,కత్తుల మంజూల,మంద లక్ష్మి, జోగు భాగ్యమ్మ,అటికం రేణమ్మ,జాటోత్ లక్ష్మి,పల్లపు లక్ష్మి, అన్నారపు లింగమ్మ,రాపాక అనిత, మహిళలు పాల్గొన్నారు.



బెల్టు షాపుల నిషేధం ఆహ్వానిస్తున్నాం : గ్రామంలో బెల్టు షాపుల నిషేదాన్ని స్వాగతిస్తున్నాం అని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.జాటోత్ చంద్రయ్య,పెండెల అంజయ్య,జోగు నర్సయ్య,మట్ట రాములు,అటికం యాదగిరి తదితరులు మాట్లాడుతూ బెల్టుషాపుల నిషేధం ద్వారానే మద్యపాన నియంత్రణ సాధ్యమని,సింగరాజుపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని మండలంలో, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు బెల్టుషాపులను నిషేదించాలని కోరారు.పాలకుర్తిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడంలో బెల్టుషాపుల నిషేధం అత్యవసరమని అన్నారు.

# రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

కిసాన్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ యాత్రలో భాగంగా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్వామినాథన్ కమిటీ సిఫారసుపై మొట్టమొదటి సంతకం చేస్తామని రాహుల్ గాంధీ తెల్పడం రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి ప్రభుత్వం రైతులపై కన్నెర చేయడమే కాకుండా రైతులను చిత్రహింసలు పెడుతూ, రైతుల ఉసురుపోసుకుంటున్న నరేంద్రమోడి, అమిత్ షా లు గంగలో కొట్టుకుపోతారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం చిన్నసన్నకార రైతులను పట్టించుకోవడం విఫలం అయ్యారని ఆయన విమర్శించారు. అలాగై ఆనాటి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్, బిజేపి పార్టీతో రహస్య ఒప్పందాలు చేసుకోని రైతులను నట్టేట ముంచిన ఘనత ఆనాటి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కు దక్కిందని ఆయన ఎద్దేవ చేశారు. ప్రతి క్వింటాలుకు కాంగ్రెస్ పార్టీ 500 రూపాయలు బోనస్ ఇచ్చేందుకు చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పామని ఆయన గుర్తు చేశారు. కనీస మద్ధతు ధరకు చట్టభద్రత కల్పించాలని హర్యాన రైతులపై దాదాపు 200 కిమీ. ల లోపు అడ్డుగా గోడలు కట్టడం, రైతుల మీదికి టియర్ గ్యాస్ ప్రయోగించడం, బాష్పవాయును విసరడం, రైతులపై బిజేపి ప్రభుత్వం కన్నెర చేసి రైతులను పొట్టన పెట్టుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించినట్టు మల్లిఖార్జున ఖర్గే ఆధ్వర్యంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే స్వామినాథన్ కమిటీ పై మొట్టమొదటి సంతకం చేస్తామని చెప్పడం సంతోషకరం అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మిఠాయిలు తినిపించుకోని సంబురాలు చేసుకున్నారు. అలాగే రైతులపై జరిపిన దాడులకు నిరసనగా కార్మిక సమ్మె లో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..!

మరోసారి బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడిగా
కోడూరి మహాత్మాచారి ఏకగ్రీవ ఎన్నిక









ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని బచ్చన్నపేట కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షునిగా. బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులుగా కోడూరు మహాత్మ చారి. ఉపాధ్యక్షులుగా గంధమల్ల కృష్ణయ్య. కవ్వం రాజిరెడ్డి. లక్కర్స్ వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శిగా కర్రె నరేష్. కోశాధికారిగా మినలాపురం సిద్దులు. ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షునిగా పోచంపల్లి నాగరాజు, మహిళ కమిటీ. నీల. కృష్ణవేణి. ఎన్నికయ్యారు సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా. కాంగ్రెస్ పార్టీ. గ్రామ శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామంలోని కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను కలుపుకుపోతూ అనునిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తాము అన్నారు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు అల్వాల ఎల్లయ్య. నల్లగోని బాలకిషన్ గౌడ్. జంగిటి. విద్యనాథ్. జిల్లెల్ల దయాకర్ రెడ్డి.నూకల బాల్ రెడ్డి. బొమ్మెర్ల వేణు వందన. ఈదులకంటి వెంకట్ రెడ్డి.బండ కింది హరిబాబు. రామిని మదన్మోహన్.గాలి క్రిష్ణ.నాయకులు దిడిగా రమేష్ ,దాచేపల్లి నర్సింగరావు, గౌస్, గోలి. బుచ్చిరాజు. అవధూత శ్రీనివాస్, దాచిపల్లి రాజయ్య .తమ్మడి. మహేందర్.దేవరకొండ రమేష్.బుర్ర. బాలమణి.సంపూర్ణ. తదితరులు పాల్గొన్నారు

## పట్టణ ఉపాధ్యక్షులుగా కవ్వం రాజిరెడ్డి

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులుగా కవ్వం రాజిరెడ్డి ని ఎన్నుకున్నట్లుగా కమిటీ సభ్యులు ,కార్యకర్తలు, నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి సమన్వయ కమిటీ సభ్యులకు అలాగే పట్టణ కార్యకర్తలకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. బచ్చన్నపేట పట్టణ కేంద్రంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ,రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలలో నాలుగు పథకాలు రెండు నెలల్లో అమలు చేసిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు.

### ముస్తాబవుతున్న యాదాద్రి మేడారం

## చల్లూరు సమ్మక్క సారలమ్మలు



రాజాపేట, ఫిబ్రవరి 15 ప్రజా గొంతుక న్యూస్
భువనగిరి జిల్లా ప్రతినిధి:

రాజాపేట మండలం యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర కోసం వేగంగా ముస్తాబు అవుతోంది. భక్తులకు ఎలాంటి ఆర్థిక నష్టం కలగకుండా ఇబ్బందులు పడకుండా ఉచిత రవాణా, ఉచిత వైద్యం, ఉచిత మంచినీటి సరఫరా, ఉచిత వసతి ఏర్పాటు, ఉచిత విద్యుత్తు ఏర్పాటు లతోపాటు చివరి రోజు ఉచిత ప్రసాద పంపిణీ కూడా నిర్వాహకులు చేపట్ట నున్నారు. మొదటి జాతర అయినప్పటికీ వేలాది మంది భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్న సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా గుట్టల పైన ఆహ్లాద వాతావరణం కమనీయమైన రమనీయమైన ప్రకృతి అందాల మధ్య వెలసిన అమ్మవార్ల ప్రాంగణం భక్తుల సౌకర్యం కోసం చదును చేస్తూ ఏర్పాటు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ భక్తుల వసతి దుకాణాల ఏర్పాటు కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నారు. యాదాద్రి మేడారం భక్తుల జాతరగా నిర్వాహకులు చెబుతున్నారు. ఈనెల 20వ తేదీన ఎల్లమ్మ బోనాలు, 21వ తేదీన సారలమ్మ గద్దెపైకి రావడం, 22వ తేదీన సమ్మక్క గద్దెపైకి రావడం, 23వ తేదీ మొక్కులు 24వ తేదీ అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగుస్తుందని ఐదు జరిగే ఈ జాతరకు అందరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.

# మహానేత రాహుల్ గాంధీ గొప్ప నిర్ణయం ..!

రైతులకు ఎంఎస్పి ధర ప్రకటించడం
హర్షించదగ్గ విషయం
కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ
శ్రీనివాస్

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో స్టేట్ కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ, సంయుక్త మోస కాంగ్రెస్ కిసాన్ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ ఆదేశాల మేరకు భారతదేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ రైతులకు ఎంఎస్పి ధర ప్రకటించడం హర్షించదగ్గ విషయమని రైతులు ఈసారి కాంగ్రెస్పార్టీని బలపరుస్తారని, అదేవిధంగా కాంగ్రెస్ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఏకకాలం చేశారని ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, పంటలకు కనీస మద్దతు ధర కావాలి కిసాన్ సంయుక్త కిసాన్ మోర్చా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరియు ఆల్ ఇండియా ఆల్ ఇండియా ఏ సి టి యు సి ఐ టి యు ఆల్ ప్రింటర్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా భారత దేశంలో జరిగే రైతు పోరాటాలను మోదీ ప్రభుత్వం వ్యతిరేక విధానాలను మించి నల్ల చట్టాలను పెట్టి 750 మంది రైతులు చావుకు కారణమైన ప్రభుత్వం మోడీ సర్కార్ బిజెపి పరిపాలన వ్యతిరేకిస్తున్నాం అంతేకాకుండా భారత దేశ చరిత్రలో హరిత విప్లవం వచ్చినప్పుడు భారతదేశము ఆదుకొని ముందుకు నడిపే కాంగ్రెస్ పార్టీ రైతులకు వెన్ను దన్నుగా ఉంటుందని ఈ పరిస్థితుల్లో కూడా మన కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ ముందుచూపుతోటి రైతులకు గిట్టుబాటు ధర ఎంఎస్పి ధరను ప్రకటించడం హర్షనీయం సం తోషం అంతేకాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మల్లు అధ్యక్షతన ఆర్ గ్యారంటీలు అమలులో ప్రధాన పాత్ర పోషిస్తుందని లోటు బడ్జెట్ ప్రభుత్వాన్ని నడిపి స్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆర్ గ్యారంటీలు అమలు దిశగాన డిపిస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలుమంచి అవగాహనతో ఉన్నారని రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ ను గెలిపిస్తారని అన్నారు. సందర్భంగా నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.